దిక్కులు పిక్కటిల్లేలా..

మదనపల్లె మండలం కోటవారిపల్లె, కొత్తపల్లె సమీపంలోని కొన్ని క్వారీల నుంచి దిక్కులు పిక్కటిల్లేలా వస్తున్న భారీ శబ్దాలతో స్థానికులు హడలిపోతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఎప్పుడుపడితే అప్పుడు పేలుళ్లు వస్తుండటంతో సమీపంలోని గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కోటవారిపల్లె సమీపంలోని నాయకురాళ్ల చెరువునకు ఎగువభాగాన రెండు క్వారీలు ఉన్నాయి. వీటిలో ఒకటి మూతపడగా, రెండో క్వారీలో రెండు నెలలుగా పనులు చేస్తున్నారు. ఇందులో నుంచే ఎక్కువగా శబ్దాలు వస్తున్నాయి. అతి సమీపంలోనే ఉడుంవారిపల్లె ఉండటంతో గోడలు, స్లాబులు పెచ్చులూడి పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. కిటికీల అద్దాలు పగుళ్లు ఏర్పడుతున్నాయి.

- క్వారీ పేలుళ్లా.. బాంబు శబ్దాలా..
- దద్దరిల్లుతున్న సమీప గ్రామాలు..!
- ప్రజాభిప్రాయ సేకరణ హామీలు ఎక్కడ?
- ఆందోళన బాటలో కోటవారిపల్లె, ఉడుంవారిపల్లె ప్రజలు
- శబ్దాలపై సోషల్ మీడియాలో వైరల్

మదనపల్లె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలంలోని కోటవారిపల్లె, కొత్తపల్లె, వలసపల్లె గ్రామాల పరిధిలో 15 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. వీటిలో తొమ్మిది క్వారీలలో పనులు జరుగుతుండగా వివిధ కారణాలతో ఆరు క్వారీలలో మధ్యలో పనులు ఆపేశారు. ప్రభుత్వం నుంచి లీజు అనుమతి పొంది, ప్రజాభిప్రాయ సేకరణ పూర్తయి పనులు ప్రారంభించాల్సినవి కూడా పదికిపైనే ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం మూడు క్వారీల నుంచి స్థానికంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇందులో కోటవారిపల్లె, ఉడుంవారిపల్లె సమీపంలోని బోడిగుట్టలో రెండు నెలలుగా క్వారీ దిమ్మెలు తీస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే శబ్దాలే బాంబు మోతలను తలపిస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే కొత్తపల్లె సమీపంలోని గుట్టలో, మాదినికొండ బోద గుట్టలో రెండు క్వారీలు ఉన్నాయి. ఇక్కడి నుంచి కూడా పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయి. ఇందులో కొత్తపల్లె, రామాపురం, ఎలకపల్లె, రంగారెడ్డికాలనీ, ఈశ్వరమ్మ కాలనీ, ఎస్.వీ.ఆర్ వీధి, బుగ్గకాలువ వరకు ధ్వనితో భయాందోళనకు గురి చేస్తున్నాయి. క్వారీకి అనుమతులు ఇచ్చే క్రమంలో స్థానికంగా ఉన్న గ్రామాల నుంచి ప్రజలతో సమావేశం నిర్వహించి మీకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకుంటామని అధికారుల సమక్షంలో హామీలు గుప్పిస్తారు. అనంతరం వాటి గురించి అధికారులు కానీ, క్వారీ నిర్వాహకులు కానీ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

రహదారి ధ్వంసం..

కొత్తపల్లె పరిధిలోని రెండు క్వారీల నుంచి గ్రానైట్ దిమ్మెలతో వెళ్తున్న లారీలు కోటవారిపల్లె మీదుగా వెళ్తున్నాయి. ఇక్కడ రహదారి గోతులు, గుంతలమయం కావడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లె సమీపంలోని గుట్టల నుంచి వస్తున్న లారీలు హంద్రీ-నీవా కాలువ గట్టుపై నుంచి మదనపల్లె-రామసముద్రం రోడ్డుపైకి వచ్చి తర్వాత కోటవారిపల్లె, బండకిందపల్లె మీదుగా మదనపల్లె-పుంగనూరు ప్రధాన రహదారికి చేరుకుంటున్నాయి. ఈ మధ్యలోని కోటవారిపల్లె వద్ద పట్టా భూమిలోని రోడ్డు గుంతలమయం కావడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో క్వారీ వ్యాపారికి, స్థానికులకు మధ్య వివాదం జరుగుతోంది. రెండు నెలల క్రితం గ్రానైట్ దిమ్మెలను తీసుకెళ్తున్న లారీలను అడ్డుకోవడంతో పంచాయితీ పోలీస్‌స్టేషన్ వరకూ వెళ్లింది.

బోర్లు పూడిపోతున్నాయి..



కోటవారిపల్లె క్వారీల చుట్టూ పంట పొలాలు, వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉన్నాయి. గతంలో ఇలాగే పెద్దపెద్ద శబ్దాలతో నాట్లు పెట్టడంతో బోరు బావిలోని గ్యాపుల్లో రాళ్లు, ఇసుక పడి పైపులు, మోటార్లు మట్టిలో కలసిపోయాయి. నాలుగేళ్ల క్రితం మావి రెండుబోర్లు అలాగే వదిలేశాను. ఉదయం పాలు పితుకుతుండగా శబ్దం రావడంతో ఆవు బెదిరి పాలు కింద పడిపోతున్నాయి. మా ఇంట్లో కిటికీలు కూడా శబ్దాలతో సెకన్ల పాటు కొట్టుకున్నాయి. ప్రజలకు, రైతులకు అలాంటి సమస్య లేకుండా చూస్తే చాలు.

- సాక్కం పార్థసారథి, రైతు, కోటవారిపల్లె, మదనపల్లె మండలం

అనుమతికి ముందు అన్నీ చెబుతారు..



క్వారీలకు పర్మిషన్ తీసుకునే ముందు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెబుతారు. శబ్దం బయటకు రాకుండా చూస్తామని అనుమతులు తీసుకునేటప్పుడు వాళ్లు చెబుతారు. ఆ తర్వాత ఎవరూ అక్కడ ఉండరు. ఒకేసారి మూడునాలుగు నాట్లు పెడుతున్నారు. పేలుళ్ల శబ్దానికి సాయంత్రం వేళ ఇంటికొస్తున్న ఆవులు కూడా బెదిరిపోతున్నాయి. ఉదయం, సాయంత్రం పాలు పితకడానికి శబ్దాలతో వీలు కావడం లేదు.

-కె.రెడ్డిసుబ్బులు, గృహిణి, ఉడుంవారిపల్లె, మదనపల్లె మండలం


పేలుళ్లు జరుపుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తాం..

గ్రానైట్ క్వారీలలో పేలుళ్లు జరుపుతున్న ప్రాంతాన్ని పరిశీలిస్తాం. అక్కడ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుంటాం. సాధారణంగా గ్రానైట్ లీజు క్వారీల్లో భారీ స్థాయిలో బ్లాస్టింగ్స్ ఉండవు. బండపైన ఓవర్‌బెడ్ తొలగించడానికి పేలుళ్లు చేస్తుంటారు. వీటికి రెవెన్యూ, పోలీస్ శాఖ అనుమతి ఉండాలి. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- రంగకుమార్, ఏడీ, గనులు, భూగర్భశాఖ, మదనపల్లె



ఉడుంవారిపల్లె ఎగువనున్న క్వారీ గుట్ట



కొత్తపల్లెకు సమీపంలోని క్వారీ తీస్తున్న గుట్ట



గుట్ట కిందనే ఉన్న ఉడుంవారిపల్లె



క్వారీ లారీలు వెళ్లడంతో గుంతలమయమైన కోటవారిపల్లె- ఉడుంవారిపల్లె రోడ్డు

అధికారులు అందుబాటులో ఉండాలి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి మండిపల్లి

రాయచోటిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన రాయచోటి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు విని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని తెలిపారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలన్నారు. విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలి

- ట్రాన్స్‌కో ఎస్ఈ రమణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ రమణ

ఒంటిమిట్ట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యుత్ పునరుద్ధరణ పనులను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని ట్రాన్స్‌కో ఎస్ఈ రమణ తెలిపారు. గురువారం ఒంటిమిట్టలోని ఎస్‌కేఆర్ సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడారు. వచ్చే 48 గంటల్లో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల్లో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, మరో 48 గంటల్లో మరింత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్‌లైన్లను, సబ్‌స్టేషన్లను పరిశీలించి అవసరమైన మరమ్మతులను చేయాలన్నారు. సెక్షన్ అధికారులు తమ పరిధిలోని పరిస్థితిని ఎప్పటికప్పుడు ఈఈలకు నివేదిక పంపాలన్నారు. అవసరమైతే విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలపాలన్నారు. సిబ్బంది తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీరు ఉదయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కట్టా రాజును కస్టడీకి ఇవ్వండి

- తంబళ్లపల్లె కోర్టులో పోలీసుల పిటీషన్



నిందితుడు కట్టా రాజు

ములకలచెరువు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు అనుచరుడు, నకిలీ మద్యం తయారీ కేంద్రానికి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన కీలక నిందితుడు కట్టా రాజును కస్టడీకి ఇవ్వాలని తంబళ్లపల్లె కోర్టులో గురువారం ఎక్సైజ్ పోలీసులు పిటీషన్ దాఖలు చేశారు. పూర్తి స్థాయిలో విచారించి కీలక విషయాలు రాబట్టేందుకు వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని పిటీషన్‌లో పేర్కొన్నారు. కట్టా రాజు ప్రధాన నిందితుడు జనార్దన్‌రావుకు ముఖ్య అనుచరుడిగా ఉంటూ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రానికి అన్నీ తానై వ్యవహరించాడు. ఆర్థిక లావాదేవీలు, బెల్ట్‌షాపులకు మద్యం తరలింపు, బెల్ట్‌షాపుల నుంచి నగదు వసూలు తదితర వ్యవహారాలను చూసుకున్నట్లు ఎక్సైజ్ పోలీసుల విచారణలో తేలింది. మదనపల్లె సబ్‌జైలులో ఉన్న కట్టా రాజును పూర్తి స్థాయిలో విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. కట్టా సురేంద్రనాయుడుతో పాటు తొమ్మిది మంది నిందితులను తంబళ్లపల్లె కోర్టు కస్టడీకి ఇవ్వడంతో విజయవాడకు చెందిన సిట్ అధికారి శ్రీనివాసరావు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు మదనపల్లె ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించి కీలక విషయాలు రాబట్టిన విషయం విదితమే. తాజాగా కీలక నిందితుడు కట్టా రాజును కూడా కస్టడీకి కోరడంతో కోర్టు అనుమతి ఇస్తే మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.

రూ.33 లక్షలకు ఐపీ

- దాఖలు చేసిన భార్యాభర్తలు

పీలేరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కలికిరికి చెందిన ఓ జంట పీలేరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో వేర్వేరుగా రూ.33.26 లక్షలకు ఐపీ దాఖలు చేశారు. పీలేరుకు చెందిన న్యాయవాది కె.శివ కథనం మేరకు... కలికిరి పట్టణం రామ్‌నగర్ కాలనీకి చెందిన షేక్ ఖాదర్‌బాషా కూల్‌డ్రింక్స్, టీ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగించేవాడు. వాటితో పాటు కలికిరి చుట్టుపక్కల ప్రాంతాల్లో పలువురి భూములు లీజుకు తీసుకుని టమోటా పంట సాగు చేసేవాడు. ప్రతికూల వాతావరణం, ధరల్లో అస్థిరత కారణంగా టమోటా పంటలో వరుసగా తీవ్ర నష్టాలు రావడంతో వాటిని అధిగమించేందుకు కలికిరి పరిసర ప్రాంతాల్లోని 23 మంది వద్ద రూ.17,76,500 అప్పులు చేశాడు. టమోటా పంటలో వరుస నష్టాల కారణంగా వారికి అప్పులు తీర్చలేక, చేసేది లేక ఐపీ(నెం.27/2025) దాఖలు చేశాడు. అదే క్రమంలో అతడి భార్య అయిన షేక్ ముంతాజ్ కూడా భర్తకు చేదోడువాదోడుగా ఉండేందుకు ఇంటిలోనే చీరల వ్యాపారం చేసేదని, వ్యాపారాభివృద్ధి కోసం కలికిరికి చెందిన ఆరుగురి వద్ద రూ.15.50 లక్షలు అప్పు చేసి సూరత్ నుంచి పెద్దఎత్తున చీరలు తెచ్చి విక్రయించేదన్నారు. ఆ వ్యాపారంలోనూ నష్టాలు రావడంతో చేసేది లేక ఆమె కూడా ఐపీ(నెం.28/2025) దాఖలు చేసింది.

CTBTA

DATE 24-10-2025

TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES

CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్	117/-	డ్రెస్డ్ స్కిన్‌తో	210/-
రిటైల్ లైవ్ బర్డ్	142/-	స్కిన్‌లెస్	235/-

భర్త చేతిలో భార్య హతం

- కేవీ పల్లెలో దారుణం

పీలేరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కట్టుకున్న వాడే కాలయముడై భార్యను కడతేర్చిన సంఘటన గురువారం కేవీ పల్లె మండలం మారెళ్ల పంచాయతీ దళితవాడలో జరిగింది. పోలీసుల కథనం మేరకు... దళితవాడకు చెందిన ఊటుపల్లె రమణ భార్య యశోదమ్మ (45) బతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లి ఇటీవలే తిరిగి వచ్చింది. అప్పటి నుంచి ఆమెపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెతో తరచూ గొడవపడేవాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం ఇంటిలో ఉన్న యశోదమ్మపై రమణ కత్తితో దాడి చేసి హత్య చేశాడు. వారికి హేమంత్ (19), భవ్య (12) ఇద్దరు సంతానం ఉన్నారు. యశోదమ్మను హతమార్చిన తరువాత రమణ కేవీ పల్లె పోలీసుస్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం. హత్య సమాచారం తెలియగానే కలకడ సీఐ లక్ష్మన్న, కేవీ పల్లె ఎస్ఐ చిన్నరెడ్డెప్ప సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు.



సంఘటనా స్థలంలో యశోదమ్మ మృతదేహం.. కూతురు భవ్యతో యశోదమ్మ (ఫైల్)

కల్తీ మద్యంతో ప్రజలను దోచుకున్న వైసీపీ

- చమర్తి జగన్‌మోహన్‌రాజు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడింది, కల్తీ మద్యం ద్వారా ప్రజల సొమ్మును దోచింది మీరు కాదా అని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడింది మీరు కాదా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేతలు ప్రత్యేకంగా యంత్రాలను ఏర్పాటు చేసి మద్యం తయారు చేశారని, ఆఫ్రికా దేశంలో కూడా వైసీపీ నాయకులు కల్తీ మద్యం తయారు చేస్తుండటంతో ఆ దేశ ప్రభుత్వం ఆ కంపెనీని మూసివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. కొంతమంది కూటమి ప్రభుత్వంపై బురదజల్లడానికి కుట్రలు చేస్తున్నారని తెలిపారు. నకిలీ మద్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఎక్సైజ్ సురక్ష యాప్‌ను తీసుకొచ్చిందని, దాని ద్వారా కల్తీ మద్యం గుర్తించవచ్చు అని తెలిపారు. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రమణ్యంనాయుడు, మండల అధ్యక్షులు మేడికొండ రవి, మార్కెట్‌యార్డు చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య, లీగల్‌సెల్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రమణ, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగొండ.. కనుల నిండా..

నెల్లూరు-అన్నమయ్య జిల్లా సరిహద్దున వెలుగొండ అందాలు చూపరులను కట్టి పడేస్తున్నాయి. నీలి మేఘాల మధ్య కొండల నుంచి జాలువారుతున్న నీటితో చూడముచ్చటగొలుపుతోంది. అడవి తల్లి పచ్చని చెట్లతో కొత్తశోభను కలిగిస్తోంది. చిట్వేలి అటవీ ప్రాంతంలో వర్షపునీటితో కర్కటేశ్వరుని నెలవైన గుండాలకోన పరవళ్లు తొక్కుతోంది. గొట్టిమానుకోనకు వర్షపునీరు వస్తుండడంతో వెలుగొండల అందాల నడుమ గొట్టిమానుకోన చూడముచ్చటగా ఉంది. మరో కోనసీమగా పిలుస్తున్న రైల్వేకోడూరు ఊటీని తలపిస్తోంది. శేషాచలం, వెలుగొండ కొండలను మేఘాలు తాకినట్లుగా అందమైన దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

- రాజంపేట/రైల్వేకోడూరు (ఆంధ్రజ్యోతి)



గుండాలకోనలో జాలువారుతున్న నీరు



చిట్వేలి-రాపూరు ఘాట్ రోడ్డు అందాలు



గొట్టిమానుకోన వద్ద



ఊటీ అందాలను తలపిస్తున్న వెలుగొండ అడవి

శైవక్షేత్రాలకు 551 ప్రత్యేక బస్సులు

- ఆర్టీసీ కడప జోన్ ఈడీ చంద్రశేఖర్

కడప మారుతీనగర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని కడప జోన్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఉన్న శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం 551 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని ఆర్టీసీ కడప జోన్ ఈడీ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం కడపలోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శైవక్షేత్రాలను దర్శించుకునేందుకు భక్తులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేసి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆ మేరకు కడప జోన్ పరిధిలో గల తిరుపతి డిపో నుంచి 10 బస్సులు, చిత్తూరు 20, అన్నమయ్య 56, కడప జిల్లా నుంచి 60, కర్నూలు 110, నంద్యాల జిల్లా నుంచి 127, అనంతపురం నుంచి 66, శ్రీసత్యసాయి జిల్లా నుంచి 102 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే బస్సుల కండిషన్‌ను మరింత మెరుగుపరిచి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిద్ధం చేశామన్నారు.

నిలువునా ముంచిన ముసురు

- తడిచిన బంతి, చామంతి పూలు
- ధరలు పతనం
- టమోటా రైతులకు తీరని నష్టం

బి.కొత్తకోట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట చుట్టుపక్కల మండలాల్లో టమోటా ప్రధానపంట. రైతుల నుదుటిరాత రాసేది ఇదే. ఈ నెల ప్రారంభం నుంచి నేలలో తేమ ఆరనీయకుండా పడుతున్న వర్షాలకు తోడు మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వాన రైతులను నిలువునా ముంచేస్తోంది. అధిక వర్షం కారణంగా టమోటా, బంతి, చామంతి లాంటి పంటలు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. చీడపీడల ప్రభావంతో పాటు, అధిక తేమశాతంతో చేతికొచ్చిన పంట చేజారిపోతుంటే నిస్సహాయ స్థితిలో బాధిత రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. చేతిలో డబ్బు వున్నా లేకపోయినా వైరల్, చీడపీడల నుంచి పంటలను కాపాడుకునేందుకు అప్పోసప్పో చేసి క్రిమిసంహారకాల స్ప్రేయింగులు చేయడం, పంట ఎదుగుదలకు డ్రిప్ ఎరువులు వదలడం చేయవచ్చు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షంతో ఏమి చేసేదని వాపోతున్నారు.



ధర లేని బంతిపూలను చూపుతున్న రైతు కేశవరెడ్డి

టమోటా రైతులకు తీవ్ర నష్టం

తేమ శాతం అధికమైతే టమోటా పంట ఏ దశలో వున్నా దెబ్బతినేస్తుంది. లేత మొక్కలైతే మొదుళ్లు కుళ్లిపోతాయి, నత్తలు కొరికేస్తాయి. పూత, కాయలు పట్టిన దశలో వుంటే పూతరాలిపోతుంది. కాయలకు, కొమ్మలకు మచ్చ, గజ్జి అల్లుకుపోతుంది. పండు దశ, ఒకటి రెండు కోతలు పడిన టమోటా తోట అయితే పచ్చికాయలకు తొడిమలో పగుళ్లు (రింగ్అవుట్) వస్తాయి. మాగిన టమోటాలు తేమ దెబ్బకు రాలిపోతాయి. వర్షం తాకిడికి దెబ్బతిన్న కాయలను కోతకోయించి మార్కెట్‌కు తరలిస్తే అవి అమ్ముడుపోవు. ఒకవేళ అమ్మినా నామమాత్రపు ధర మాత్రమే పలుకుతాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా కుళ్లిపోయి పారబోసిన కుప్పలు, తోటలలో నేలరాలిన కాయలు, ముసురు ధాటికి ఆకులు రాలిపోయి కొమ్మలలో మిగిలిన పిందెలు దర్శనమిస్తున్నాయి. పీటీఎం, ములకలచెరువు, బి.కొత్తకోట ఇలా ఏ మండలం చూసినా వందల ఎకరాల టమోటా పంట వివిధ దశలలో దెబ్బతిన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల ధరలు నిలకడగా లేకపోవడంతో పాటు, ఈ వర్షం ధాటికి దిగుబడి కూడా తగ్గిపోవడంతో టమోటా సాగు చేసిన ప్రతిరైతుకు రూ.లక్షలలో నష్టం వచ్చిందంటే అతిశయోక్తి కాదు.



మార్కెట్‌కు పనికిరాని టమోటాలను పారబోసిన దృశ్యం

దీపావళి కాంతి లేని బంతి.. చామంతి

ప్రతి ఏడాది దసరా, దీపావళికి బంతి, చామంతి పూలు మంచి ధరలు పలికి రైతులకు గిట్టుబాటు అవుతుంది. సరిగ్గా ఈ పండుగలకు కాపు వచ్చేలా పూలసాగు చేస్తారు. ఈ ఏడాది వరలక్ష్మీవ్రతం సమయంలో బాగా, దసరా ప్రారంభంలో సుమారుగా ధర పలికిన పూలు దీపావళి సమయానికి డీలా పడ్డాయి. కిలో రూ.30-40 కూడా అమ్ముడుకాక పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తేమ లేకుండా వున్న పూలకు మాత్రమే గిరాకీ వుంటుంది. సరిగ్గా పండుగ సమయంలో ముసురు పట్టుకోవడంతో తోటల్లోని పూలన్నీ తడిచి ముద్దయ్యాయి. వీటిని మార్కెట్లకు తరలించినా ఫలితం వుండదని తోటల్లోనే వదిలేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.



నేల రాలిన టమోటాలు

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రాయచోటి టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని మురళీ రిసార్ట్స్‌లో గురువారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్-2025 పోటీల్లో ఉమ్మడి కడప జిల్లా విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారని కళా ఉత్సవ్ జిల్లా నోడల్ ఆఫీసర్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కళా ఉత్సవ్ పోటీలకు ఎస్సీఆర్టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కార్ట్ ఉపాధ్యాయులు భ్రమరాంబ, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు

రేపు నీటి ప్రాజెక్టుల విశ్లేషకుడు రాక

రైల్వేకోడూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జలవనరులు, సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకుడు టి.లక్ష్మీనారాయణ శనివారం రైల్వేకోడూరుకు వస్తున్నట్లు సీపీఐ సీనియర్ నాయకుడు తుమ్మల రాధాక్రిష్ణయ్య, యువ నాయకుడు మలిశెట్టి జతిన్‌లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై అధ్యయనంలో భాగంగా వారు వస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ అధ్యక్షుడు అక్కినేని భవానీప్రసాద్, సెంటర్ ఫర్ లిబర్టీ అధ్యక్షుడు నలమోతు చక్రవర్తిలతో కూడిన ప్రతినిధి బృందం గాలేరు-నగిరి సుజల స్రవంతి రెండో దశ నిర్మాణం, అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ ప్రాధాన్యతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కోడూరు, రాజంపేట, కడప ప్రాంతాల్లో ఈ నెల 25, 26 తేదీల్లో పర్యటిస్తున్నారని తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో హోంలో ప్రధాన సమావేశం నిర్వహిస్తునట్లు తెలిపారు.

పిడుగుపాటుతో గేదె మృతి

రామాపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో గురువారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పాటుకు సుద్దమళ్ల పంచాయతీ దిగువ దళితవాడకు చెందిన పెదవీధి కృష్ణయ్యకు చెందిన గేదె మృతి చెందినట్లు బాధితుడు వాపోయాడు. రోజు కట్టేసే ప్రాంతంలో బర్రెను కట్టేసి ఉంచామని, సమీపంలో పిడుగు పడడంతో శబ్దానికి, వేడికి పాలు ఇచ్చే గేదె మృతి చెందిందన్నారు. తనకు ఈ గేదే జీవనాధారమని, పాలు అమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నానని బాధితుడు తెలిపాడు. దాదాపు రూ.50 వేల గేదె మృతి చెందిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.



పిడుగుపాటుతో మృతి చెందిన గేదె

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

రాయచోటిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి గురువారం రాయచోటి పట్టణంలోని మాసాపేట రెడ్డివారిపల్లెలో 1వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు పాలంపల్లె అయ్యవారురెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు మంత్రి మండిపల్లి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు వైసీపీ కార్యకర్తలతో పాటు నాయకులు కూడా వైసీపీ పార్టీపై విశ్వాసం కోల్పోతున్నారన్నారు. భవిష్యత్తులో వైసీపీ ఖాళీ అయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌వలి, టీడీపీ నాయకులు రవి, జంగం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెంలో: మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి స్వగృహంలో రాయచోటి వైసీపీ నాయకుడి ముఖ్య అనుచరులు ఖలీల్ బాషా, రాజేంద్రప్రసాద్‌లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బోనమల ఖాదర్‌వలి, జిలానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటీస్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి

రాజంపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఐటీఐలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఏపీఎస్ ఆర్టీసీలో అప్రెంటిస్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలని రాజంపేట ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, ఐటీఐల జిల్లా కన్వీనర్ రామమూర్తి గురువారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో డీజిల్ మెకానిక్ 33, మోటారు మెకానిక్ 4, ఎలక్ట్రీషియన్ 4, వెల్డర్ 1, పెయింటర్ 1, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ 1 చొప్పున మొత్తం 44 సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్య ర్థులు నవంబరు నెల 8వ తేదీలోపు ఆన్‌లైన్‌లో, వెబ్‌సైట్‌లలో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు అప్రెంటిషిప్ సలహాదారు కె.గంగయ్య 7799698809 నంబరుకు సంప్రదించాలని కోరారు.

అసాంఘికాలపై డ్రోన్‌తో ప్రత్యేక నిఘా : డీఎస్పీ

నిమ్మనపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నేరాలను పూర్తిగా అరికట్టేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందకు డ్రోన్‌తో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు మదనపల్లి డీఎస్పీ మహేంద్ర తెలిపారు. గురవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నిర్మానుష్య ప్రదేశాలు, చెట్ల కింద, పాడుబడిన ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట, గోలీలు, కోడిపందాలు, గంజాయి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపడం, త్రిపుల్ రైడింగ్, ఓవర్‌స్పీడ్, ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు అడ్డుకట్ట వేయనున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, ట్రైనీ ఎస్ఐ శ్రీప్రియ తదితరులు పాల్గొన్నారు.

లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసిన జడ్జి

రాయచోటిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఉమ్మడి కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు డాక్టర్ యామిని సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, కడప సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫక్రుద్దీన్ గురువారం రాయచోటి సబ్ జైలులో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను తనిఖీ చేసి జైలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యత గురించి ఖైదీలకు తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టంపై అవగాహన కల్పించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరిండెంట్, ప్యానల్ న్యాయవాది, ఖైదీలు పాల్గొన్నారు.



రాయచోటి సబ్‌జైల్లో ఖైదీలతో మాట్లాడుతున్న బాబాఫక్రుద్దీన్


భారీ వర్షానికి నేలకొరిగిన వరి పంట



నేలకొరిగి నీట మునిగిన కోతకు వచ్చిన వరిపంట

సుండుపల్లె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికొచ్చిన వరిపంట నీటి పాలు అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ముడుంపాడు, పెద్దినేనికాలువ, మాచిరెడ్డిగారిపల్లె, మడితాడుతో పాటు మరికొన్ని గ్రామ పంచాయతీల్లో సాగు చేసిన వరి పంట చేతి కందే సమయానికి వర్షార్పణం అయిందన్నారు. పెద్దినేని కాలువ గ్రామ పంచాయతీకి చెందిన నారాయణ, బాలాజీ, జయరామయ్య, హరికుమార్‌లతో పాటు మరికొంత మంది రైతులు రెండు ఎకరాలు, మూడు ఎకరాలు సాగు చేసుకుని ఉన్నారని, బుధవారం కురిసిన ఎడతెరిపిలేని వర్షం వల్ల 70 శాతం వరి పంట నేలకొరిగి నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ముడుంపాడుకు చెందిన అమ్మనాయక్, సుబ్బరాం వరి పంట నీట మునిగింది. కోతకు వచ్చిన వరిపంట నీట మునగడంతో అధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతులు విన్నవించారు.

నందలూరులో 62 ఎకరాల్లో పంట నష్టం



వర్షానికి నేలకొరిగిన వరిపంటను చూపుతున్న రైతు జయచంద్రారెడ్డి

నందలూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో దాదాపు 62 ఎకరాల్లో వరిపంట నేలకొరిగింది. పొత్తపి, నూకినేనిపల్లె, టంగుటూరు, కుమరునిపల్లె, ఆడపూరు, పాటూరు ప్రాంతాల్లో వరిపంటకు నస్టం వాటిల్లింది. ఆడపూరు గ్రామ పంచాయతీల్లోని జయచంద్రారెడ్డికి చెందిన ఐదెకరాల్లో వేసిన వరిపంట నేలకొరిగింది. ఆడపూరు ఏవో విజయకుమారి పంటనష్టాన్ని పరిశీలించారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

రైల్వేకోడూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సిగె చెన్నయ్య తెలిపారు. గురువారం డిసెంబరు 6,7 తేదీల్లో కడపలో నిర్వహించే రాష్ట్ర స్థాయి మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు పడి ఉన్నాయన్నారు. దళితవాడల్లో అభివృద్ధి కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య, ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు న్యాయం చేయకపోతే చావే శరణ్యం

- ఎస్పీకి బాధితుడి ఫిర్యాదు

రాయచోటిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీసులు న్యాయం చేయకపోతే తనకు చావే శరణ్యమని, తన అల్లుడికి డబ్బులు ఇప్పిస్తే సంవత్సరాల తరబడి ఇవ్వకుండా వేధిస్తున్నాడంటూ రాయచోటి పట్టణంలోని బోస్‌నగర్‌కు చెందిన షేక్.మహమ్మద్‌హరూన్ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... అన్నమయ్య జిల్లా పరిధిలోని సంబేపల్లె మండలం దేవపట్లకు చెందిన షేక్.మహమ్మద్‌హరూన్ గత ఆరేళ్లుగా రాయచోటి పట్టణంలోని బోస్‌నగర్‌లో నివాసం ఉంటూ చికెన్ సెంటర్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరికీ వివాహం చేశారు. ఈ క్రమంలో అతని పెద్ద కుమార్తె షహనాజ్‌ను రాయచోటి పట్టణానికి చెందిన షేక్.చాన్‌బాషా కుమారుడు ఫైరోజ్‌బాషాకు ఇచ్చి పదేళ్ల క్రితం వివాహం చేశాడు. అయితే కూతురు, అల్లుడు ఇద్దరు కువైత్‌లో ఉంటున్నారు. అల్లుడు ఫైరోజ్‌బాషా కువైత్‌లో ఏసీలు బిగించే షాపు పెట్టుకొని వ్యాపారం నడిపేవాడని తెలిపారు. తాను కూడా తన అల్లుడి షాపులో 5 ఏళ్లు పనిచేశానని తెలిపారు. ఈ క్రమంలో గతంలో వేరే వ్యక్తుల షాపులో పనిచేసే తన అల్లుడు సొంతంగా షాపు పెట్టుకునేందుకు డబ్బులు కావాలని అడగడంతో చిన్నమండెం మండలం చాకిబండకు చెందిన నజీర్‌ఖాన్ వద్ద రూ.14 లక్షలు, సంబేపల్లెకు చెందిన సాయి అనే వ్యక్తి వద్ద రూ.5 లక్షలు, అలాగే సంబేపల్లెకు చెందిన మరో మహిళ వద్ద రూ.2 లక్షలు, రాయచోటి పట్టణానికి చెందిన గౌస్‌ఖాన్ వద్ద రూ.5 లక్షలు ఇప్పించానని ఫిర్యాదులో వివరించాడు. అయితే గత నాలుగేళ్లుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తన అల్లుడు ఫైరోజ్‌బాషాను డబ్బులు గట్టిగా అడిగితే మద్యం సేవించి బెట్టింగులు ఆడుతూ ఇంటికి వచ్చి తన కూతురిని ఇబ్బందులు పెడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను అనారోగ్య రీత్యా ఇబ్బందులు పడుతున్నానని, తాను పూచీ పడిన వారికి డబ్బులు ఇప్పించాలని ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారించి న్యాయం చేయకపోతే తనకు ఆత్మహత్య తప్పదని షేక్.మహమ్మద్‌హరూన్ జిల్లా ఎస్పీని వేడుకుంటున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మహమ్మద్‌హరూన్

రసాభాసగా టీడీపీ సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ

పెనగలూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ గురువారం రసాభాసగా సాగింది. మండలంలో ఉన్న 16 పంచాయతీల్లో అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులను ఎన్నుకునేందుకు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకుడు దొడ్డపనేని రాజానాయుడు, కృష్ణచైతన్య, హేమాంబరావు, మండల పరిశీలకుడు శ్రీనాథ్‌రెడ్డి అధ్యతక్షన పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తమకు అన్యాయం జరుగుతోందని పరిశీలకులతో వాగ్వాదానికి దిగారు. వెంటనే ఎస్ఐ డి.రవిప్రకాష్‌రెడ్డి జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం ఎస్ఐ కల్యాణ మండపం నుంచి అందరిని బయటకు పంపించి పంచాయతీల వారిగా పార్టీ కార్యకర్తలు, నాయకులను పిలిపించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాత్రి 7.30 గంటల వరకు సంస్థాగత పార్టీ పరిశీలకులు మాత్రం కార్యకర్తల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి పంపించడమే తమ బాధ్యత అని స్పష్టం చేశారు. మిగతా కార్యక్రమాలను పార్టీ అధిష్టానం చూసుకుంటుందని వారికి నచ్చజెప్పారు.

అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోండి

- ఎస్పీకి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

రైల్వేకోడూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేసే ముఠాపై తగిన చర్యలు తీసుకోవాలని గురువారం రాయచోటిలో ఎస్పీ ధీరజ్ కునిబిల్లికి ఫిర్యాదు చేసినట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సంబంధం లేని వ్యక్తులు తమ పార్టీలో ఉంటున్నామంటూ నష్టం కల్గిస్తున్నారన్నారు. ప్రత్యక్షంగా ఎఫ్‌బీ ఐడీలు, ఫేక్‌లతో పార్టీకి నష్టం కలిగించే విధంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు. గతంలో రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును కూడా ఎస్పీకి వివరించామన్నారు. దీంతో స్పందించిన ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి నివేదిక తెప్పించుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. అనంతరం ఎస్పీని సత్కరించారు. కార్యక్రమంలో జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి, నాయకులు పగడాల చంద్రశేఖర్, ఆలం రమేష్, పగడాల వెంకటేష్, ఆనాల రమేష్ పాల్గొన్నారు.



ఎస్పీని సత్కరిస్తున్న నాయకులు


టమోటా తోటను పరిశీలించిన అధికారులు



టమోటా పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారిణి సింధూరి

గాలివీడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 'తెగుళ్ల బారిన టమోటా' అనే కథనంపై గురువారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి స్పందించిన ఉద్యానవన అధికారిని సింధూరి గురువారం మండలంలోని పేరంపల్లె, గాలివీడు గ్రామాల్లో పంటను పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. కూరగాయ పంటలైన టమోటా, వంగలో అధిక వర్షాల వలన మొక్క ఎదుగుదల తగ్గుతోందని, పూత రాలడం, ఎండు తెగులు, బ్యాక్టీరియా, మచ్చ తెగులు, కాయకుళ్లు ఆశించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నివారణకు పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత వరకు త్వరగా బయటకు పంపాలన్నారు. వర్షాలు ఆగిన వెంటనే మూడు పంతొమ్మిదులు లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలను కూడా పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన, వ్యవసాయ అధికారులు రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో వాలీబాల్ క్రీడాపోటీలు



క్రీడాకారులతో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు

రాజంపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాజంపేటలో డివిజన్ స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఎస్‌జీఎఫ్ బాలీబాల్ క్రీడా పోటీల్లో ఏడు మండలాల నుంచి ఎంపికైన 130 మంది క్రీడాకారులు అండర్-14, 16 విభాగాల్లో బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలను రాజంపేట, పుల్లంపేట మండల విద్యాశాఖాధికారులు సుబ్బరాయుడు, చక్రధర్‌రాజు గురువారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, డివిజన్ కో ఆర్డినేటర్ హమీద్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు షామీర్ బాషా పాల్గొన్నారు.

తెగనమ్ముకుంటున్నారు



పుల్లారెడ్డిపేట వద్ద రోడ్డుపై మొక్కజొన్న విక్రయాలు చేస్తున్న రైతులు

- రైతులను వెంటాడుతున్న తుఫాను భయం
- దళారులు చెప్పిన ధరకు మొక్కజొన్న విక్రయాలు

దువ్వూరు/రాజుపాళెం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎటూ నష్టపోయాం.. వచ్చినకాడికి వస్తుందనే రీతిలో మొక్కజొన్న విత్తనాలను రైతులు తెగనమ్ముకుంటున్నారు. అగ్గికి ఆజ్యం పోసినట్లుగా గత పది రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో ఆందోళనలో ఉన్న మొక్కజొన్న రైతులను తుఫాను భయం వెంటాడుతోంది. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడుతాయనే హెచ్చరికలతో రోడ్లమీద ఆరబెట్టిన జొన్న విత్తనాలను మూడు రోజులుగా జోరుగా విక్రయాలు చేస్తున్నారు. వ్యాపారులు, దళారులు ఎంత ధర చెబితే అంతకే మారుమాట లేకుండా విక్రయిస్తున్నారు.

దువ్వూరు, రాజుపాళెం మండలాల్లో మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు గత పది రోజులుగా వర్షానికి అష్టకష్టాలు పడుతున్నారు. వర్షం వచ్చినపుడు పట్టలు కప్పడం, తిరిగి ఆరబెట్టడం ఇదేతంతుగా మారింది. ఈ నేపథ్యంలో తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా జడివాన పడటం.. గురువారం కొద్దిగా తెరిపి ఇవ్వడంతో రైతులు వ్యాపారులను ఆశ్రయించి దిగుబడులను తెగనమ్ముకుంటున్నారు. రైతుల్లో నెలకొన్న ఆందోళనను గమనించిన కొందరు



కానగూడూరు వద్ద మొక్కజొన్నలు కాటా వేస్తున్న దృశ్యం

వ్యాపారులు తక్కువ ధర చెల్లించి సొమ్ము చేసుకుంటున్నారు. క్వింటాలుకు రూ.1600 నుంచి రూ.1700 దాకా ధర చెల్లించి కొనుగోలు చేపట్టారు. రైతులు చేసేది లేక కిమ్మనకుండా దిగుబడులను వ్యాపారులపరం చేస్తున్నారు. మరికొందరు మనసు ఒప్పక రోడ్లమీద అలాగే ఉంచారు. గుడిపాడు వద్ద రోడ్లమీద కనుచూపుమేర మొక్కజొన్నలను ఆరబెట్టి వర్షం భయంతో కుప్పలు చేసి వాటిపై పట్టలు కప్పి ఉంచారు.

వ్యవసాయ రంగాన్ని విస్తరించాలి



మాట్లాడుతున్న విస్తరణ సంచాలకులు డాక్టర్ శివనారాయణ

సీకేదిన్నె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగాన్ని మరింతగా విస్తరించాలని ఆచార్య ఎన్జీరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివనారాయణ తెలిపారు. స్థానిక ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే సాంకేతిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి వాటి పురోగతిపై చర్చించారు. ప్రతి శాస్త్రవేత్తకు తమ విభాగంలో సాధించాల్సిన అభివృద్ధిపై మార్గదర్శకాలను సూచించారు. రైతులకు మరిన్ని మెరుగైన సేవలను అందించాలన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా కేవలం వ్యవసాయ పంటలే కాకుండా ఉద్యాన పాడి, కోళ్ల, గొర్రెలు, మేకలు పెంపకంపై దృష్టిపెట్టి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా వర్మీకంపోస్టు, పుట్టగొడుగుల పెంపకం, కోళ్ల, గొర్రెలు, మేకల పెంపక, చిరుధాన్యాల విలువ జోడింపు కేంద్రాలను సందర్శించి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం విశ్వవిద్యాలయంలో చేపడుతున్న పనులను వివరించారు. కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త అంకయ్యకుమార్, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి, ఏరువాక కేంద్రం సమన్వయకర్త క్రిష్ణప్రియ, కేవీకే శాస్త్రవేత్తలు ప్రశాంతి, శిల్పకళ, మహేష్‌బాబు, మానస, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో పోలీసుల దాడులు

- జూదరులు, మట్కా బీటర్ల అరెస్టు
- జార్ట్‌క్లబ్‌లో తనిఖీలు



అరెస్టు చేసిన జూదరులను చూపుతున్న టూటౌన్ ఎస్ఐ

ప్రొద్దుటూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడంలో భాగంగా గురువారం వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పోలీసుస్టేషన్ల పరిధిలలో పోలీసులు దాడులు నిర్వహించారు. బుధవారం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్‌ను కలిసి ఇక్కడ సాగుతున్న మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్‌లతోపాటు క్యాసినోలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎస్పీ ఆదేశాలతో వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు. వన్‌టౌన్ లిమిట్స్‌లో పెన్నానగర్‌కు చెందిన షేక్ సాదక్ వలి, ఆర్ట్స్ కాలేజీ రోడ్డుకు చెందిన గూగూడు అలియాస్ ఖాదర్‌వలిలు వేర్వేరు ప్రదేశాల్లో మట్కా ఆడుతుండగా అరెస్టు చేశారు. సాదక్‌వలి వద్ద రూ.4500, ఖాదర్‌వలి వద్ద రూ.3010 నగదుతో పాటు మట్కా పట్టీలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తిమ్మారెడ్డి తెలిపారు. అలాగే టూటౌన్ పరిధిలోని మోడంపల్లె బైపాస్ ప్రాంతంలో ఐదుగురు జూదరులను అరెస్టు చేసి, రూ.6,390 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాఘవేంద్రారెడ్డి తెలిపారు. త్రీటౌన్‌పరిధిలో సీఐ వేణుగోపాల్ నేతృత్వంలో జమ్మలమడుగు రోడ్డులోని జార్జ్‌క్లబ్‌ను తనిఖీ చేశారు. అక్కడ జూదం నిర్వహించరాదని క్లబ్ నిర్వాహకులను హెచ్చరించారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు



రౌడీషీటర్లను నడిపిస్తున్న సీఐ బాలమద్దిలేటి, పోలీసులు

సీకేదిన్నె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు చింతకొమ్మదిన్నె సీఐ బాల మద్దిలేటి తెలిపారు. సీఐ వివరాల మేరకు.. ఈనెల 21వ తేదీ ఇందిరానగర్‌లో హేమంత్ అనే వ్యక్తిపై రౌడీషీటర్ చిలకలబావి చాంద్‌బాష కత్తితో దాడి చేయ డంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యా యత్నం కేసు నమోదు చేశారు. గురువారం ఇందిరానగర్ వద్ద చాంద్‌బాషాతో పాటు ఇందిరానగర్‌లోని అతని అనుచరులు ఎర్రబల్లి అబ్దుల్, షేక్ జాకీర్‌హుస్సేన్, వల్లి అలియాస్ ఖాదర్‌హుస్సేన్‌లను అరెస్టు చేశామన్నారు. అనంతరం ఇందిరానగర్ వీధుల్లో నడిపించుకుంటూ తీసుకెళ్లారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని తెలియజేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి కడప సెంట్రల్‌జైలుకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

12 మంది పేకాట రాయుళ్లు...

పులివెందుల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మండల పరిధిలోని రాయలాపురం వద్ద పేకాట ఆడుతున్న 12మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు అర్బన్ సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. గురువారం అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు చేయగా పేకాట ఆడుతున్న హరికృష్ణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డితో పాటు మరో పదిమందిని అరెస్టు చేశామన్నారు. వారి నుంచి రూ.39410 స్వాధీనం చేసుకునట్లు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పులివెందుల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రంరెడిపల్లెకు చెందిన శ్రీరామ్(30) అనే వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. శ్రీరామ్ ఉదయం బాత్‌రూమ్‌కు వెళ్లి అక్కడే పడిపోయి మృతి చెందారు. ఈ విషయంపై సమాచారం అందడంతో ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించి, శ్రీరామ్ మృతిపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆకాంక్ష లక్ష్యాలపై అవగాహన అవసరం

కడప ఎన్జీఆర్ సర్కిల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆకాంక్ష లక్ష్యాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ఐసీడీఎస్ పీడీ రమాదేవి అన్నారు. స్థానిక పీడీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన ఆకాంక్ష జిల్లాల బ్లాక్‌లకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర పోషణ అభియాన్ టిహెచ్‌ఓడి శ్రీదేవితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన 112 జిల్లాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా ఉందన్నారు. ఈ జిల్లాలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఒక కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఇందులో ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంటు సర్వీసెస్ పాత్ర చాలాకీలకమైందన్నారు. ప్రధానంగా పోషకాహార లోపాన్ని తగ్గించడం, తల్లి శిశువులకు సంరక్షణ కల్పించడంతో పాటు ఆరు సంవత్సరాల్లోపు పిల్లల శారీరక మానసిక అభివృద్ధిని ప్రోత్సహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు అనుబంధ పోషకాహార భద్రత కింద పోషకారాహార ం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఐసీడీఎస్ కింద పిల్లలకు ప్రీస్కూలు విద్యను అందజేస్తారన్నారు. ఇది వారి



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి

పాఠశాల విద్యకు పునాది వేస్తుందని ఆమె వివరించారు. రోగనిరోధకత ఆరోగ్య తనిఖీలు అవసరమైనప్పుడు రిఫరెన్స్ సేవలందించడం వంటి ప్రాథమిక ఆరోగ్య సేవలను అంగన్వాడీ కేంద్రాలు అందిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజరు, పోషణ అభియాన్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డుల అభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవరెడ్డి

కమలాపురం రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్‌యార్డుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా పరిధిలోని పలువురు మార్కెట్‌యార్డుల కమిటీల చైర్మన్లు తెలిపారు. గురువారం కమలాపురం మార్కెట్‌యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ రాఘవరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీల, యార్డుల అభివృద్ధి, పాలకవర్గాల ప్రస్తుత సమస్యలు, రైతుల సంక్షేమం, రైతులకు అందిస్తున్న మద్దతు ధరల అమలు తదితర విధానాలపై చర్చించామని తెలిపారు. మార్కెట్‌యార్డుల ఆదాయం పెంపుతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, జమ్మలమడుగు నాగేశ్వర్‌రెడ్డి, మైదుకూరు రవీంద్ర, బద్వేలు సుప్రజ, పులివెందుల అమర్‌నాథ్, సింహాద్రిపురం రామసూరారెడ్డి, ప్రొద్దుటూరు అధ్యక్షురాలు వద్ది సురేఖలు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ప్రవేశాలు

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కడప డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి నవంబరు 5 వరకు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని వీసీ జయరామిరెడ్డి తెలిపారు. యూనివర్శిటీలో ప్రవేశం పొందిన విద్యార్థులకు సినిమా, మీడియా, గేమింగ్, అడ్వర్టైజింగ్, డిజైన్, ఆర్ట్ గ్యాలరీలు వంటి రంగాల్లో విస్తృతమైన కెరీర్ అవకాశాలు ఉంటాయన్నారు. ఇంటర్ (ఏ గ్రూపులో అయినా) లేదా డిప్లమో పాస్ అయి ఉండాలి. ఇతర వివరాలకు 9985588105, 90524 60323 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా ప్రారంభించాలి - తులసిరెడ్డి

వేంపల్లె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కడప-రాజంపేట- కోడూరు -రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనులను త్వరగా ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం ఈ రోడ్డు విస్తరణ పనులను 122 కిలో మీటర్ల పొడవుతో, నాలుగు వరుసల రోడ్డుగా రూ.3232 కోట్లతో మంజూరు చేసిందన్నారు. టెండర్లు అయిపోయి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయమన్నారు. నిరంతర రద్దీగా ఉండే రోడ్డులో తరచూ ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయన్నారు. విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

హైవే అధికారుల నిర్లక్ష్యం... విద్యుత్‌షాక్‌తో బర్రె మృతి



ఫెన్సింగ్ లేకుండా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్, చుట్టూ ఉన్న తీగజాతి మొక్కలు



మృతి చెందిన గేదె

చెన్నూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హైవే అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి బుధవారం ఓ గేదె షాక్‌కు గురై మృతి చెందింది. స్థానికుల కథనం మేరకు.. చెన్నూరు-ఖాజీపేట మధ్య హైవేవంతెనకు కొక్కిరాయపల్లెకు వెళ్లేదారిలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌కు హైవే అధికారులు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయలేదు. దీనికితోడు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తీగజాతి మొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారింది. ఈ నేప ్యం లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ట్రాన్స్ ఫార్మర్ సమీపంలోకి వెళ్లిన గేదె విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై మృతి చెందింది. దీంతో స్థానిక రైతులు ఆగ్ర హం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న తీగలను తొలగించాలని కోరినా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే పాడి గేదె మృతి చెందిందన్నారు. బాధిత రైతు తనకు నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా కొందరు హైవే సిబ్బంది చనిపోయిన పాడిగేదెకు రూ.4వేలు లేదా 5వేలు ఇస్తామని బేరసారాలకు వచ్చారని స్థానికులు చెబుతున్నారు. .

వరకట్నం వేధింపు కేసు నమోదు

కడప క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కడప నగరం టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో వక్కలపేటలో నివాసం ఉంటున్న రేవతికి బాలాజీనగర్‌కు చెందిన లోకేశ్‌కు మూడేళ్ల కిందట వివాహమైంది. వివాహమైనప్పటి నుంచి వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. భర్తతో పాటు అత్త మామలు, అక్కా బావ వేధిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కడప టూటౌన్ ఎస్ఐ ఎస్‌కేఎం హుసేన్ ఐదుగురిపై వరకట్నం వేధింపు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర రవాణాశాఖ మంత్రిని కలిసిన ఎన్జీవోలు



మంత్రిని కలసిన ఎన్జీవో సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు, కమిటీ సభ్యులు


కడప కలెక్టరేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గురువారం రాయచోటిలోని అతిథి గృహంలో కడప, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల ఎన్జీవో సంఘానికి మూడో పర్యాయం ఎన్నికైన అధ్యక్షుడు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిత్యపూజయ్య, కోశాధికారి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి పద్మనాభరావులతో కూడిన నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం ముందుంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగులకు డీఏ ప్రకటించారని, దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తారన్నారు. బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సంఘ నాయకులకు సూచించారు. కాగా, అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగే ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘ సమావేశానికి శుక్రవారం ఏపీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణలు హాజరు కానున్నారని ఉమ్మడిజిల్లాల అధ్యక్షుడు బి.శ్రీనివాసులు తెలిపారు. ఉద్యోగులంతా సమావేశానికి హాజరు కావాలన్నారు.

యువకుడు అదృశ్యం



ఖాజా మొహిద్దీన్

కడప క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కడప నగరం గుర్రం చెన్నయ్యవీధికి చెందిన షేక్ ఖాజా మొహిద్దీన్ ప్రైవేటు జాబ్ చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. అప్పులు ఎక్కువ చేశాడు. వాటిని తీర్చలేక గత నెల 16న ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమయ్యాడు. తండ్రి మున్నా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.



కావలెను

ప్రొద్దుటూరు ప్లైవుడ్ షాపు నందు పవర్ టూల్స్, సేల్స్& మెకానిక్ షాప్ సేల్స్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీసు బాయ్, అవుట్‌డోర్ సేల్స్‌మెన్ కావలెను. సెల్ : 91004 63787
Ajc-249681

WANTED TEACHERS

Maths - IX & X - 1, Social - III to V - 1, Drawing - 1, P.E.T. - 1, Warden (Male) - 2, Contact : 91549 44970, 91549 44955
AJC-000

CHANGE OF NAME

★ I, MAHAMMAD SULAIMAN (OLD NAME), S/o. SHAIK MAHAMMAD ANEEF R/o. 52/107-1, Kummaraveedi, Nabikota, Kadapa, 516003, A.P, INDIA. I changed my name to SHAIK MOHAMMAD SULAIMAN. Henceforth, I will be known as SHAIK MOHAMMAD SULAIMAN (New Name). AJH-003529

WANTED

జిరాక్స్ ఆపరేటర్, కంప్యూటర్ ఆపరేటర్ (తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ అనుభవం కలవారు కావలెను.) Kadapa Locals Only. Cell : 62815 10785
Ajc-000

CHANGE OF NAME

★ I, SHAIK MAHAMMAD ANEEF (OLD NAME), S/o SHAIK MAHABOOB VALI. R/o. 52/107-1, Kummaraveedi, Nabikota, Kadapa, 516003, A.P, INDIA. I changed my name to SHAIK MOHAMMAD HANEEF. Henceforth, I will be known as SHAIK MOHAMMAD HANEEF (New Name). AJH-003530

PASSPORT MISSING

I, SHAIK MAGBUL JAN W/o. SHAIK ABDULSATAR, R/o. D.No.10/80, Kummarakunta street, Kadapa City, Y.S.R.Disrict, A.P.-516001, have lost my passport bearing No. J0643479, while shifting House Kadapa on 20.03.2025. If anybody found please Contact above address.
AJC-000

CHANGE OF NAME

★ I, SHAIK NAZIMUNNISA (OLD NAME), W/o SHAIK MAHAMMAD ANEEF. R/o. 52/107-1, Kummaraveedi, Nabikota, Kadapa, 516003, A.P, INDIA. I changed my name to SHAIK NAJUMUNNISA. Henceforth, I will be known as SHAIK NAJUMUNNISA (New Name). AJH-003531

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

స్థలం కొనిస్తామంటూ.. మోసం చేశారు

- రూ.70 లక్షలు తీసుకొని స్థలం చూపలేదు..
- డబ్బులు ఇవ్వమంటే బెదిరిస్తున్నారు..
- న్యాయం చేయాలంటూ మహిళల ఆందోళన

కడప క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): స్థలం కొనిస్తామంటూ చెప్పి తమ భర్త వద్ద నుంచి రూ.70లక్షలకు పైగా డబ్బులు తీసుకుని స్థలం కొనివ్వకపోవడం.. సంవత్సరాలు గడస్తున్నా డబ్బులు ఇవ్వకపోవడం, అడిగితే బెదిరిస్తున్నారంటూ శ్వేత అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. తమను మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ గురువారం ఆమె తమ బంధువులతో కలిసి ఆందోళనకు దిగారు. ఈ మేరకు కడప ఆర్టీసీ బస్టాండు సమీపంలోని పెట్రోలు బంకు నిర్వాహకుడి ఇంటి ఎదుట మహిళలు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. విషయం



పెట్రోలు బంకు నిర్వాహకుడి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న మహిళలు

తెలుసుకున్న చిన్నచౌకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్తకు స్థలం ఇప్పిస్తామంటూ రూ.70 లక్షలకు పైగా తీసుకున్నాడని.. స్థలం ఇవ్వాలని అడిగితే స్థలం లేదని, దానికి బదులుగా పెట్రోలు బంకు లీజుకు ఇస్తానంటూ చెప్పాడన్నారు. తరువాత తమకు డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై చిన్నచౌకు ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డిని వివరణ కోరగా.. గతంలో బాధితుల నుంచి గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు వచ్చిందని, డబ్బుల విషయం కావడంతో కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించామన్నారు. అయితే బాధితులు ఆందోళనకు దిగిన విషయం తెలిసి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సర్దిచెప్పి పంపించామన్నారు.



నిత్యపూజేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు

సిద్దవటం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : నిత్యపూజేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం లంకమల అభయ రాణ్యంలో వెలసిన నిత్యపూజేశ్వరాలయ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి జగన్‌మోహన్‌రాజు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఆయనకు ఆలయ సంప్రదాయాలతో ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఆలయ పాలకమండలి సభ్యుల చేత సిద్దవటం రంగనాథస్వామి ఆలయంలో ఎండోమెంట్ ఈవో శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ఛైర్మన్‌గా జంగిటి రాజేంద్రప్రసాద్, పాలకవర్గ సభ్యులుగా మల్లీశ్వరి, వసంత, వెంక టసుబ్బయ్య, క్రిష్ణయ్య, పార్వతమ్మ, వెంకటసుబ్బయ్య, రాజేశ్వరి, శివారెడ్డి, రూప, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇన్‌చార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు మాట్లా డుతూ నిత్యపూజేశ్వరకోన ఆలయ అభివృద్ధికి నూతనంగా ఎన్ని కైన ఛైర్మన్ రాజేంద్రప్రసాద్, పాలకమండలి సభ్యు లు ఒక బాధ్య తగా తీసుకుని భక్తులకు మెరుగైన వసతుల కోసం కృషి చేయా లన్నారు. మహిళలకు టాయిలెట్ గదులు, రెండో ముఖ ద్వారం నుంచి పంచలింగాల వరకు తారురోడ్డు నిర్మాణ పనులు చేపట్టేం దుకు కృషి చేస్తానన్నారు. భక్తుల సంఖ్య రెట్టింపు అయ్యేటట్లు చూడాలని కోరారు. ఆలయ ఛైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సింగిల్‌విండో అధ్యక్షుడు దశరథనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు రాజశే ఖర్, రాష్ట్ర దూదేకుల సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభ ద్రుడు, రాష్ట్ర బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులునా యుడు, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు జ్యోతి, జగదీశ్వర్‌రెడ్డి, మండల మాజీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ రాజంపేట ఇన్‌చార్జి జగన్‌మోహన్‌రాజు

డ్వాక్రా సంఘాలకు రుణం అందజేత

చిన్నమండెం, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ కార్యాలయంలో ఎస్‌బీఐ చిన్నమండెం బ్యాంక్ మేనేజర్ వెంకటయ్య ఆధ్వ ర్యంలో 6 డ్వాక్రా సంఘాలకు మిచ్ అనిమల్స్ కోసం కోటి రూపాయల బ్యాంక్ లింకేజ్ రుణం అందజేశారు. ఇందుకు సంబంధించి నిర్వహించిన సమావేశానికి డీఆర్‌డీఏ పీడీ ఎం.నాగేశ్వర్‌రావు, బ్యాంక్ ఎల్‌డీఎం అంజనే యులు, డీపీఎం బీఎల్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏపీఎం రెడ్డెమ్మ, సీసీలు నాగ రాజు, రెడ్డెన్న, అంజలి, వెంకటలక్ష్మి, సుధామణి, వీవోఏలు హాజరయ్యారు.



ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): లక్కిరెడ్డిపల్లెకు చెందిన ఎర్రగోళ్ల రెడ్డెయ్య ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేసన్ డైరెక్టర్‌గా గురువారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. అటవీ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ సుజయ్‌కృష్ణ, రంగారావు ప్రమాణస్వీకారంలో పాల్గొని ఆయన్ను సన్మానించారు. అనంతరం లక్కిరెడ్డిపల్లెకు చెందిన టీడీపీ నాయ కులు ఎర్రగోళ్ల రెడ్డెయ్య గజమాలతో సన్మానం చేశారు. ఈ సంద ర్భంగా రెడ్డెయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రోడ్డు రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మండి పల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పీసీసీబీ డైరెక్టర్ సుబ్బారెడ్డి, యాదవ సంఘం నాయకులు బడుగు వాసుదేవుడు, సుధాకర్‌యాదవ్, లక్కిరెడ్డిపల్లె మైనార్టీ మండలాధ్యక్షుడు ఆరీ ఫుల్లా, దేవప్రకాశ్‌రెడ్డి, నసీరుద్దీన్, సెల్లు శ్రీనివాస్‌యాదవ్, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారంలో పాల్గొన్న రెడ్డెయ్య

గ్రామ దేవత సేవలో సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బలిజపల్లెలో వెలసిన గ్రామదేవత సఫలమ్మ సేవలో గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు తరించారు. కోళ్లదేవర మహోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. టీడీపీ నాయ కులు, గ్రామ పెద్దలు ఆయనకు గజమాలలు, దుశ్శాలువాలతో స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు అనంతరం ఆలయంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించిన అనంతరం కోళ్ల దేవర కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెయ్యేటి వద్ద జాగ్రత్తలు తీసుకోండి

పెనగలూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వరదనీటితో చెయ్యేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. చెయ్యేరులో వరద ప్రవాహాన్ని చూసి ఆస్వాదించేందుకు చెయ్యేటి వద్దకు వస్తున్న ప్రజలకు జాగ్రత్తలు చెబుతూ ప్రజలు ఏటిలో దిగకుండా ఓబిలి గ్రామ టీడీపీ అధ్య క్షుడు ఎస్.అమీరుల్లా బృందం కాపలాగా నిలిచింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బృందాలుగా కాపలాగా ఉన్నారు.

పాత చిట్వేలిలో వైద్యశిబిరం


చిట్వేలి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాతచిట్వే లిలో గురువారం డీహెచ్‌వో లక్ష్మీనరసయ్య ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌వో శేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంఎల్‌హెచ్‌వో కల్పన, ఏఎన్ఎం క్రిష్ణవేణి, ఆశావర్కర్, కన్యాకు మారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ అంజనే యులు పేర్కొన్నారు. గురువారం స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికా ర్డులు, మెడిసిన్, ఎక్స్‌రే హాల్, కాన్పుల గదిని ఆయన పరిశీ లించారు. అనంతరం మాట్లాడుతూ రైల్వేకోడూరు, లక్కిరెడ్డి పల్లె ఆసుపత్రుల్లో గైనకాలజిస్ట్ పోస్టును భర్తీ చేస్తామన్నారు. ఆసుపత్రి వచ్చిన వారిని రెఫర్ చేయవద్దని, ఇక్కడే చికిత్స చేయించాలన్నారు. మందులు అందుబాటులో ఉండాలన్నారు.

కార్యకర్తల కష్టాల్లో పాలు పంచుకుంటా

చిన్నమండెం, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): కార్యకర్తల కష్టనష్టాల్లో పాలు పంచుకుంటానని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పడమటికోన, కలి బండ, కేశాపురం, పొలిమేరపల్లె, బోనమల, చిన్నర్సుపల్లె, దేవగు డిపల్లి గ్రామాల ప్రజలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.















PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Sri Shaik Jul Fakeer** S/o **Shaik Khaja peer** R/o Door No. 25/136-2, Budansab Street, Rayachoty Town Post, Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within Five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:- Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Municipality & Village fields in Sy.No. 828 an extent of 81.3 Square yards out of Ac. 6-98 cents houses bearing D.No. 25/136-2 in ward no. 25 at Bethal Colony **Bounded by:** East – Site of M. Nagaraja S/o M. Pullaiah, West - 8cubits width Rastha, North-Site of K.Saraswathamma W/o K. Venkatramana, South - Site of S. Ameerjan S/o S. Bashu **Measuring :** East - West (length) = 55 feets, North - South (width) = 13.3 feets R.C.C. building with doors, door frames, windows, almaras, steps and all fittings attached to the building with easementary right. (Property covered in registered sale deed No. 6245/2008 (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Smt. Vangimalla Prabhavathamma** W/o **V. Krishna Reddy** R/o Door No. 1/-19, Dinnemeda Palli, H/o Rowthkunta Village, Post, Sambepalli Mandal, Annamayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within Five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after seven days will not binding upon my client's company for the below schedule property. **SCHEDULE OF PROPERTY**:-Annamayya Dist. erstwhile YSR Kadapa District, Rayachoty sub. Reg. Dist. Rayachoty Village fields in Sy. No. 276 vacant site an extent of 166.66 Square yards out of Ac. 250 square yards out of Ac. 3-32 cents with Plot No. 22 **Bounded by:** East – Site in Plot No. 24,25 of Palagiri Naveed, West - 30 feets width Rasta, North - Site in Plot No. 21, South - Site in Plot No. 23 **Measuring :** East - West (length) = 50 feets, North - South (width) = 30feets (Property covered in registered sale deed Nos. 7959/2020, 7960/2020, (S.R.O. Rayachoty)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746







రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

చిన్నమండెం, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.


గుంజనేరుకు జలకళ

పెనగలూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గుంజనేరుకు జలకళ వచ్చింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల గుంజనేటికి నీరు చేరింది. అయితే గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం లేక పోవడంతో ప్రవాహం పెద్దగా కనిపించలేదు.











నిలువునా ముంచిన ముసురు

- తడిచిన బంతి, చామంతి పూలు
- ధరలు పతనం
- టమోటా రైతులకు తీరని నష్టం

బి.కొత్తకోట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట చుట్టుపక్కల మండలాల్లో టమోటా ప్రధానపంట. రైతుల నుదుటిరాత రాసేది ఇదే. ఈ నెల ప్రారంభం నుంచి నేలలో తేమ ఆరనీయకుండా పడుతున్న వర్షాలకు తోడు మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వాన రైతులను నిలువునా ముంచేస్తోంది. అధిక వర్షం కారణంగా టమోటా, బంతి, చామంతి లాంటి పంటలు కోలుకోలేని విధంగా దెబ్బతి న్నాయి. చీడపీడల ప్రభావంతో పాటు, అధిక తేమశాతంతో చేతికొచ్చిన పంట చేజారిపోతుంటే నిస్సహాయ స్థితిలో బాధిత రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. చేతిలో డబ్బు వున్నా లేకపోయినా వైరస్‌లు, చీడపీడల నుంచి పంటలను కాపాడుకునేందుకు అప్పోసప్పో చేసి క్రిమిసంహారకాల స్ప్రేయింగులు చేయడం, పంట ఎదుగుదలకు డ్రిప్ ఎరువులు వదలడం చేయవచ్చు. ఎడ తెరిపి లేకుండా పడుతున్న వర్షంతో ఏమి చేసేదని వాపోతున్నారు.



మార్కెట్‌కు పనికిరాని టమోటాలను పారబోసిన దృశ్యం

టమోటా రైతులకు తీవ్ర నష్టం

తేమ శాతం అధికమైతే టమోటా పంట ఏ దశలో వున్నా దెబ్బతినేస్తుంది. లేత మొక్కలైతే మొదుళ్లు కుళ్లిపోతాయి, నత్తలు కొరికేస్తాయి. పూత, కాయలు పట్టిన దశలో వుంటే పూతరాలిపోతుంది. కాయలకు, కొమ్మలకు మచ్చ, గజ్జి అల్లుకుపోతుంది. పండు దశ, ఒకటి రెండు కోతలు పడిన టమోటా తోట అయితే పచ్చికాయలకు తొడిమలో పగుళ్లు (రింగ్‌అవుట్) వస్తాయి. మాగిన టమోటాలు తేమ దెబ్బకు రాలిపోతాయి. వర్షం తాకిడికి దెబ్బతిన్న కాయలను కోతకోయించి మార్కెట్‌కు తరలిస్తే అవి అమ్ముడుపోవు. ఒకవేళ అమ్మినా నామమాత్రపు ధర మాత్రమే పలుకుతాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా కుళ్లిపోయి పారబోసిన కుప్పలు, తోటలలో నేలరాలిన కాయలు, ముసురు ధాటికి ఆకులు రాలిపోయి కొమ్మలలో మిగిలిన పిందెలు దర్శనమిస్తున్నాయి. పీటీఎం, ములకలచెరువు, బి.కొత్తకోట ఇలా ఏ మండలం చూసినా వందల ఎకరాల టమోటా పంట వివిధ దశలలో దెబ్బతిన్నట్టు కనిపిస్తోంది. ఇటీవల ధరలు నిలకడగా లేకపోవడంతో పాటు, ఈ వర్షం ధాటికి దిగుబడి కూడా తగ్గిపోవడంతో టమోటా సాగు చేసిన ప్రతిరైతుకు రూ.లక్షలలో నష్టం వచ్చిందంటే అతిశయోక్తి కాదు.

దీపావళి కాంతి లేని బంతి.. చామంతి

ప్రతి ఏడాది దసరా, దీపావళికి బంతి, చామంతి పూలు మంచి ధరలు పలికి రైతులకు గిట్టుబాటు అవుతుంది. సరిగ్గా ఈ పండుగలకు కాపు వచ్చేలా పూలసాగు చేస్తారు. ఈ ఏడాది వరలక్ష్మీవ్రతం సమయంలో బాగా, దసరా ప్రారంభంలో సుమారుగా ధర పలికిన పూలు దీపావళి సమయానికి డీలా పడ్డాయి. కిలో రూ.30-40 కూడా అమ్ముడుకాక పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తేమ లేకుండా వున్న పూలకు మాత్రమే గిరాకీ వుంటుంది. సరిగ్గా పండుగ సమయంలో ముసురు పట్టుకోవడంతో తోటల్లోని పూలన్నీ తడిచి ముద్దయ్యాయి. వీటిని మార్కెట్లకు తరలించినా ఫలితం వుండదని తోటల్లోనే వదిలేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.



నేల రాలిన టమోటాలు



ధర లేని బంతిపూలను చూపుతున్న రైతు కేశవరెడ్డి

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు

రాయచోటిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని మురళీ రిసార్ట్స్‌లో గురువా రం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్-2025 పోటీ ల్లో ఉమ్మడి కడప జిల్లా విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారని కళా ఉత్సవ్ జిల్లా నోడల్ ఆఫీసర్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కళా ఉత్సవ్ పోటీలకు ఎస్సీఆర్టీ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించడం, కళల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్థులకు వేదికను అందించడం, ప్రాంతీయ స్థాయిలో కళలను ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కార్ట్ ఉపాధ్యాయులు భ్రమరాంబ, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

పీలేరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పీలేరు మండలం తలపుల గ్రామంలో పేకాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ గురువారం తెలిపారు. వారిని అరెస్టు చేసి వారి నుంచి రూ.42 వేలు, నాలుగు మోటారు సైకిళ్లు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనలో మరో ముగ్గురు పారిపోయారని, వారిని కూడా త్వరలో పట్టుకుంటామని తెలిపారు. మండలంలో పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

రాయచోటిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి గురువారం రాయచోటి పట్టణంలోని మాసాపేట రెడ్డివారిపల్లెలో 1వ వార్డుకు చెందిన వైసీపీ నాయకుడు పాలంపల్లె అయ్యావారురెడ్డి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు మంత్రి మండిపల్లి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారందరికీ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు నీరాజనం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు వైసీపీ కార్యకర్తలతో పాటు నాయకులు కూడా వైసీపీ పార్టీపై విశ్వాసం కోల్పోతున్నారన్నారు. భవిష్యత్తులో వైసీపీ ఖాళీ అయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కరరెడ్డి, రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌వలి, టీడీపీ నాయకులు రవి, జంగంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో: మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి స్వగృహంలో రాయచోటి వైసీపీ నాయకుడి ముఖ్య అనుచరులు ఖలీల్ బాషా, రాజేంద్రప్రసాద్‌లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఏఎంసీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బోనమల ఖాదర్‌వలి, జిలానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు శిక్ష



శిక్ష పడ్డ తమిళ స్మగ్లర్లు

పీలేరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఎర్ర చందనం స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు తమిళ స్మగ్లర్లకు తిరుపతి లోని ప్రత్యేక కోర్టు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. పీలేరు ఎఫ్ఆర్ఓ జయప్రసాద్ కథనం మేరకు... తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా వాళ్లిపట్టు పోస్టు బాలప్పనురు వాసి కుప్పస్వామి విజయ్‌కుమార్, తిరువణ్ణామలై జిల్లా కొట్టుతురు గ్రామానికి చెందిన రామ్‌రాజు 2018 డిసెంబరు 6న ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తుండగా పీలేరు రేంజ్ సిబ్బంది తిరుపతి జిల్లా యల్లమంద గ్రామం వద్ద పట్టుకున్నారన్నారు. వారిపై ఓఆర్ నెం.35/2018-19 నెంబరుతో కేసు నమోదు చేసి విచారణ జరిపారు. ఈ నేపథ్యంలో తిరుపతిలోని ఎర్రచందనం కేసుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి కేసు పూర్వాపరాలు పరిశీలించి వారిద్దరికీ ఐదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.3 లక్షల జరిమానా విధించారన్నారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఇద్దరిని నెల్లూరులోని కేంద్ర కారాగారానికి తరలించినట్లు జయప్రసాద్ వివరించారు.

మద్యం తరలిస్తున్న మాజీ సైనికుడు అరెస్టు

మదనపల్లెటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మాజీ సైనికులకు ప్రతి నెలా మిలటరీ క్యాంటీన్‌లో ఇచ్చే మద్యానికి అదనంగా అనుమతికి మించి మద్యం తరలిస్తున్న మాజీ సైనికుడిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. మదనపల్లెకు చెందిన మాజీ సైనికుడు రమేశ్ 41 మిలిటరీ మద్యం బాటిళ్లను రవాణా చేస్తుండగా బుధవారం రాత్రి సబ్‌కలెక్టరేట్ ఎదుట ఎక్సైజ్ సీఐ భీమలింగ ఆధ్వర్యంలో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. రమేశ్ వద్ద మద్యం రవాణాకు ఎలాంటి అనుమతి లేకపోవడం, అనుమతికి మించి మద్యం బాటిళ్లను రవాణా చేస్తుండడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కాగా ఈ కేసును పక్కదారి పట్టించేందుకు పలువురు ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం.

'ఎక్సైజ్‌సురక్ష' డౌన్‌లోడ్‌పై ప్రత్యేక డ్రైవ్

మదనపల్లెటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నిత్యం 13 వేల మందికి ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్‌లోడ్ చేయించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎక్సైజ్ సూపరిం టెండెంట్ మధుసూదన్ పేర్కొ న్నారు. గురువారం జిల్లా వ్యాప్తంగా వున్న 123 మద్యం దుకాణాలు, 11 బార్ల వద్ద ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి మద్యం దుకాణం వద్ద ఎక్సైజ్ సురక్ష యాప్ పోస్టర్లను అతికించారు. దీంతో పాటు మద్యం దుకాణ నౌకరు వినియోగదారుల చేత ఎక్సైజ్ సురక్ష యాప్‌ను వారి మొబైల్‌లో డౌన్‌లోడ్ చేయించారు. మదనపల్లె ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 26 మద్యం దుకాణాలు, ఐదు బార్లతో ఎక్సైజ్ సీఐ భీమలింగ ఆధ్వర్యంలో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. జిల్లా వ్యాప్తంగా ఈ స్పెషల్ డ్రైవ్‌ను పర్యవేక్షించిన ఈఎస్ ఫోన్‌లో మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మద్యం దుకాణం వద్ద నౌకరు (మద్యం విక్రయించే వ్యక్తి) తప్పనిసరిగా 100 మందితో ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్‌లోడ్ చేయించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

- రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్‌కుమార్

మదనపల్లె అర్బన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేట్ పరం కాకుండా అడ్డుకుని, బహుజన వైద్య విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక చిత్తూరు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన వైద్య పోరాట ధర్నా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రస్తుతం ప్రైవేట్ పరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల వైద్య విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని, దీన్ని అడ్డుకుని పోరాటాల ద్వారా బహుజన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణంలో నాణ్యత లేకుండా చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వైద్య కళాశాలలను బడా బాబులకు కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రప్ప మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణ చేయరాదని హైకోర్టులో పిటీషన్ దాఖలు చేస్తే అక్కడ కూడా పక్కన పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు విజయ్‌కుమార్, ప్రభాకర్, జిల్లా కార్యదర్శి యుగంధర్, సురేంద్ర, జయచంద్ర, బీఎస్పీ నేతలు పాల్గొన్నారు.

పోలీసులు న్యాయం చేయకపోతే చావే శరణ్యం

- ఎస్పీకి బాధితుడి ఫిర్యాదు



మీడియాతో మాట్లాడుతున్న మహమ్మద్‌హారూన్

రాయచోటిటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పోలీసులు న్యాయం చేయకపోతే తనకు చావే శరణ్యమని, తన అల్లుడికి డబ్బులు ఇప్పిస్తే సంవత్సరాల తరబడి ఇవ్వకుండా వేధిస్తున్నాడంటూ రాయచోటి పట్టణంలోని బోస్‌నగర్‌కు చెందిన షేక్.మహమ్మద్‌హరూన్ ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... అన్నమయ్య జిల్లా పరిధిలోని సంబేపల్లె మండలం దేవపట్లకు చెందిన షేక్.మహమ్మద్‌హరూన్ గత ఆరేళ్లుగా రాయచోటి పట్టణంలోని బోస్‌నగర్‌లో నివాసం ఉంటూ చికెన్ సెంటర్‌లో పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతనికి ముగ్గురు కుమార్తెలు కాగా అందరికీ వివాహం చేశారు. ఈ క్రమంలో అతని పెద్ద కుమార్తె షహనాజ్‌ను రాయచోటి పట్టణానికి చెందిన షేక్.చాన్‌బాషా కుమారుడు ఫైరోజ్‌బాషాకు ఇచ్చి పదేళ్ల క్రితం వివాహం చేశాడు. అయితే కూతురు, అల్లుడు ఇద్దరు కువైత్‌లో ఉంటున్నారు. అల్లుడు ఫైరోజ్‌బాషా కువైత్‌లో ఏసీలు బిగించే షాపు పెట్టుకొని వ్యాపారం నడిపేవాడని తెలిపారు. తాను కూడా తన అల్లుడి షాపులో 5 ఏళ్లు పనిచేశానని తెలిపారు. ఈ క్రమంలో గతంలో వేరే వ్యక్తుల షాపులో పనిచేసే తన అల్లుడు సొంతంగా షాపు పెట్టుకునేందుకు డబ్బులు కావాలని అడగడంతో చిన్నమండెం మండలం చాకిబండకు చెందిన నజీర్‌ఖాన్ వద్ద రూ.14 లక్షలు, సంబేపల్లెకు చెందిన సాయి అనే వ్యక్తి వద్ద రూ.5 లక్షలు, అలాగే సంబేపల్లెకు చెందిన మరో మహిళ వద్ద రూ.2 లక్షలు, రాయచోటి పట్టణానికి చెందిన గౌస్‌ఖాన్ వద్ద రూ.5 లక్షలు ఇప్పించానని ఫిర్యాదులో వివరించాడు. అయితే గత నాలుగేళ్లుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తన అల్లుడు ఫైరోజ్‌బాషాను డబ్బులు గట్టిగా అడిగితే మద్యం సేవించి బెట్టింగులు ఆడుతూ ఇంటికి వచ్చి తన కూతురిని ఇబ్బందులు పెడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను అనారోగ్య రీత్యా ఇబ్బందులు పడుతున్నానని, తాను పూచీ పడిన వారికి డబ్బులు ఇప్పించాలని ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారించి న్యాయం చేయకపోతే తనకు ఆత్మహత్య తప్పదని షేక్.మహమ్మద్‌హరూన్ జిల్లా ఎస్పీని వేడుకుంటున్నారు.

రసాభాసగా టీడీపీ సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ

పెనగలూరు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ సంస్థాగత ఎన్నికల అభిప్రాయ సేకరణ గురువారం రసాభాసగా సాగింది. మండలంలో ఉన్న 16 పంచాయతీల్లో అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులను ఎన్నుకునేందుకు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. నియోజకవర్గ పరిశీలకుడు దొడ్డపనేని రాజానాయుడు, కృష్ణచైతన్య, హేమాంబరావు, మండల పరిశీలకుడు శ్రీనాథ్‌రెడ్డి అధ్యతక్షన పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తమకు అన్యాయం జరుగుతోందని పరిశీలకులతో వాగ్వాదానికి దిగారు. వెంటనే ఎస్ఐ డి.రవిప్రకాష్‌రెడ్డి జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం ఎస్ఐ కల్యాణ మండపం నుంచి అందరిని బయటకు పంపించి పంచాయతీల వారిగా పార్టీ కార్యకర్తలు, నాయకులను పిలిపించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాత్రి 7.30 గంటల వరకు సంస్థాగత పార్టీ పరిశీలకులు మాత్రం కార్యకర్తల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి పంపించడమే తమ బాధ్యత అని స్పష్టం చేశారు. మిగతా కార్యక్రమాలను పార్టీ అధిష్టానం చూసుకుంటుందని వారికి నచ్చజెప్పారు.

అసత్య ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోండి

- ఎస్పీకి ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

రైల్వేకోడూరు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేసే ముఠాపై తగిన చర్యలు తీసుకోవాలని గురువారం రాయచోటిలో ఎస్పీ ధీరజ్ కునిబిల్లికి ఫిర్యాదు చేసినట్లు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి సంబంధం లేని వ్యక్తులు తమ పార్టీలో ఉంటున్నామంటూ నష్టం కల్గిస్తున్నారన్నారు. ప్రత్యక్షంగా ఎఫ్‌బీ ఐడీలు, ఫేక్‌లతో పార్టీకి నష్టం కలిగించే విధంగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. అసత్య ఆరోపణలతో వ్యక్తిత్వ హననం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించామన్నారు. గతంలో రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును కూడా ఎస్పీకి వివరించామన్నారు. దీంతో స్పందించిన ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడి నివేదిక తెప్పించుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. అనంతరం ఎస్పీని సత్కరించారు. కార్యక్రమంలో జనసేన రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి, నాయకులు పగడాల చంద్రశేఖర్, ఆలం రమేష్, పగడాల వెంకటేష్, ఆనాల రమేష్ పాల్గొన్నారు.



ఎస్పీని సత్కరిస్తున్న నాయకులు

టమోటా తోటను పరిశీలించిన అధికారులు



టమోటా పంటను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారిణి సింధూరి

గాలివీడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): 'తెగుళ్ల బారిన టమోటా' అనే కథనంపై గురువారం ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి స్పందించిన ఉద్యానవన అధికారిని సింధూరి గురువారం మండలంలోని పేరంపల్లె, గాలివీడు గ్రామాల్లో పంటను పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. కూరగాయ పంటలైన టమోటా, వంగలో అధిక వర్షాల వలన మొక్క ఎదుగుదల తగ్గుతోందని, పూత రాలడం, ఎండు తెగులు, బ్యాక్టీరియా, మచ్చ తెగులు, కాయకుళ్లు ఆశించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నివారణకు పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత వరకు త్వరగా బయటకు పంపాలన్నారు. వర్షాలు ఆగిన వెంటనే మూడు పంతొమ్మిదులు లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాలను కూడా పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన, వ్యవసాయ అధికారులు రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల బకాయిలు చెల్లించండి

- ఆస్ట్రేలియాలో మంత్రికి ఏపీ విద్యార్థుల వినతి

మదనపల్లెటౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విదేశాల్లో చదువుతున్న ఏపీ విద్యార్థులకు ఉపకార వేతనాల బకాయిలను చెల్లించాలని ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను ఏపీ విద్యార్థులు కోరారు. బుధవారం మెల్‌బోర్న్ గ్రాండ్‌హ్యాట్‌లో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మదనపల్లెకు చెందిన సాఫ్ట్‌వేర్ విద్యార్థి విలియంబాబు తన స్నేహితులతో కలసి మంత్రి నారాలోకేశ్‌ను కలిశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాల బిల్లులను పెండింగ్ పెట్టిందని, కూటమి ప్రభుత్వం విద్యార్థులపై కనికరం చూపి ఆ బకాయిలను ఇప్పించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో మోనాష్ యూనివర్సిటీ విద్యార్థులు సాయి, శ్రవణ్, రుచిత తదితరులు పాల్గొన్నారు.

అసాంఘికాలపై డ్రోన్‌తో ప్రత్యేక నిఘా : డీఎస్పీ

నిమ్మనపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): నేరాలను పూర్తిగా అరికట్టేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు డ్రోన్‌తో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు మదనపల్లి డీఎస్పీ మహేంద్ర తెలిపారు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. నిర్మానుష్య ప్రదేశాలు, చెట్ల కింద, పాడుబడిన ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట, గోలీలు, కోడిపందాలు, గంజాయి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌స్పీడ్, ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు అడ్డుకట్ట వేయనున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, ట్రైనీ ఎస్ఐ శ్రీప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, A. SIVA GAMI, W/o Late I. NAGABUSHANAM, R/at #5-50, Irugu Rangaiah Gari Palli (V), Gadanki (P), Pakala (M), Tirupati Dist, AP, declare that my son's name has been changed from I. SAI KRISHNA (Old Name) to ANAGALLU DHANUSH (New Name). Hereafter, he shall be known as ANAGALLU DHANUSH for all purposes.
AJT - 1745

CHANGE OF NAME
I,RATAKONDA VENKATA MADHUSUDHANA (Old Name) S/o RATAKONDA VENKATA RAMANA, R/o.15-235, Subash Chandra Bose Road, MADANAPALLI, ANNAMAYYA Dt. AP-517325. I changed my name to RATAKONDA VENKATA MADHUSUDHAN (New Name) S/o RATAKONDA VENKATA RAMANA. Henceforth I will be known as RATAKONDA VENKATA MADHUSUDHAN (New Name).
AJT - 1748

CHANGE OF NAME
I, RATAKONDA VENKATA MONALIKA (Old Name) D/o RATAKONDA VENKATA MADHUSUDHAN, R/o.15-235, Subash Chandra Bose Road, MADANAPALLI, ANNAMAYYA Dt. AP-517325. I changed my name to RATAKONDA VENKATA MONAALIKA (New Name) D/o RATAKONDA VENKATA MADHUSUDHAN. Henceforth I will be known as RATAKONDA VENKATA MONAALIKA (New Name).
AJT - 1749

TOLET
Two Bed Room Flat With Car parking Facility Available Adress 19-9-61,B1,Old Tiruchanoor Road, OPP Electrical DE Office,Jayalakshmi Colony, Tirupati Con: 8074282118
AJT -1733

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 246955

CHANGE OF NAME
★ నేను, పూల సుబ్రమణ్యం, పూల కిషిత తండ్రిని, ఇంటి నంబర్:6-116, ఎం.పి.పి. స్కూల్ స్ట్రీట్, చౌడేపల్లి, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-517257 నివాసి, నా కుమార్తె పూల కిషిత పేరును పూల కార్తికగా మార్చినట్లు తెలియజేస్తున్నాను. AJH-26874

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

బ్రిడ్జిని నిర్మించండి సారూ....?

● గ్రామాలకు స్తంభించిన రాకపోకలు



వంక ఉధృతితో ఇబ్బందిపడుతున్న ప్రజలు

గుర్రంకొండ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రామానికి వెళ్లే దారిలో బ్రిడ్జి లేకపోవడంతో వర్షం వస్తే ఎగువ, దిగువ కమ్మపల్లెకు రవాణా స్తంభిస్తుంటోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటారు. వంక ఉధృతంగా ప్రవహిస్తే రెండు గ్రామాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. చెర్లోపల్లె పంచాయతీ ఎగువకమ్మపల్లె, దిగువకమ్మపల్లెలో 150 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ గ్రామాలకు వెళ్లేందుకు తారురోడ్డు లేకపోవడంతో ఉన్న మట్టి రోడ్డుపైనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్డులో వంక ఉంది. వర్షాలు కురిస్తే ఈ వంక ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బిల్డింగ్ సొసైటీ సమస్యలను పరిష్కరించాలి



మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎస్టీ ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు

మదనపల్లె అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మదనపల్లె డివిజన్‌లో ఎరుకుల ఎస్టీ ఎంప్లాయిస్ బిల్డింగ్ సొసైటీ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ మంత్రి అనగాని ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. మదనపల్లెలో తమకు రెవెన్యూ సమస్యలు ఉన్నాయని రాజధాని అమరావతిలో మంత్రిని సొసైటీ సభ్యులు పూల వెంకటరమణ, ఎం.శ్రీనివాసులు, సి.కొండయ్య, వెంకటప్ప, పీవీ రమణ కలిసి తమ సమస్యలను వివరించారు. తమ సొసైటీకి ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం భూమిని కేటాయించగా అందులోకి దౌర్జన్యంగా మరికొందరు ఆక్రమిస్తున్నారని, న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. అనంతరం తమ ఫిర్యాదును మంత్రికి సమర్పించారు. మంత్రి పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండండి



కుషావతి నది వద్ద ఆగిన వాహనాలు

పెద్దమండ్యం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేయాలని మండల అధికారులు సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం తహసీల్దార్ తేజస్వి, ఎంపీడీఓ శ్రీధర్‌రావు పెద్దమండ్యం, కలిచెర్ల, పాపేపల్లి, సిద్దవరం, వెలిగల్లు, తురకపల్లి గ్రామాల్లో పర్యటించారు. అధికార సిబ్బంది ప్రజలకు అందుబాటులో వుండాలన్నారు. వరద పరిస్థితి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. పెద్దమండ్యం కుషావతినది తారురోడ్డు ధ్వంసమవడంతో తెలియక నీటి ప్రవాహంలో వెళ్లడంతో వాహనం ఇరుక్కుపోయింది. దీంతో రెండు గంటల పాటు రాకపోకలు నిలిచి పోయాయి. నీటి ఉధృతికి దెబ్బతిన్న రోడ్డు గుంతలో రాళ్లు వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. వర్షపునీటి ఉధృతి ప్రవాహాల ప్రాంతానికి వెళ్లకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ వీఆర్వోలు, కార్యదర్శులు పర్యవేక్షించారు.

ఎమ్మెల్సీ శ్రీకాంత్‌ను కలిసిన తంబళ్లపల్లె టీడీపీ నేతలు

తంబళ్లపల్లె, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్‌ను తంబళ్లపల్లె మండల టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కుప్పంలో టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి ఎమ్మెల్సీని కలిసి తంబళ్లపల్లెలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. తంబళ్లపల్లెలో టీడీపీకి కష్టపడి పనిచేసి వైసీపీ అరాచక పాలనలో అక్రమ కేసులు, దాడులు భరించిన నేతలు, కార్యకర్తలకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తంబళ్లపల్లె టీడీపీకి కంచుకోటని పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గంలో ప్రక్షాళన జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తల అభిప్రాయం మేరకు ఇన్‌చార్జ్‌ని నియమించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో తంబళ్లపల్లె టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

ముమ్మరంగా రోడ్ల విస్తరణ పనులు



కంప చెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కలకడ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గుడిబండ పంచాయతీలో రోడ్ల విస్తరణ పనులను ముమ్మరంగా చేపట్టినట్లు టీడీపీ నేతలు తెలిపారు. గుడిబండ సహా చొక్కనవారిపల్లి, తెట్టు గ్రామాలకు వెళ్లే తారు, సీసీ రోడ్లకు ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు వర్షాలకు పెరిగి గ్రామస్థులకు అసౌకర్యంగా మారాయి. దీంతో సొంత నిధులు ఖర్చుచేసి ఎక్స్‌కవేటర్‌తో వాటిని తొలగించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఎనుగొండప్రసాద్ నాయుడు, ఆనందరెడ్డి, వీరయ్య, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పరస్పర భాగస్వామ్యంతోనే ఉన్నతమైన ప్రమాణాలు

● యూఎస్ఏ ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ సీఈఓ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న యూఎస్ఏ ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ సీఈఓ ప్రసాద్

కురబలకోట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యా రంగంలో పరస్పర భాగస్వామ్యంతోనే ఉన్నతమైన ప్రమాణాలను విద్యార్థులకు అందివ్వడం, వారి ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడవచ్చని యూఎస్ఏ ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ సీఈఓ మావుదూరి ప్రసాద్ పేర్కొన్నారు. అంగళ్లు సమీపంలోని డీమ్డ్ టు బీ మిట్స్ యూనివర్సిటీని యూఎస్ఏ ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ సీఈఓ, వీసీ చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా భాగస్వామ్యాలు, పరిశోధన కార్యక్రమాలు, అధ్యాపక మార్పిడి విద్యార్థుల అభివృద్ధి అవకాశాలు వంటి సహాయ సహకారాలు అందివ్వడం ప్రధానుద్దేశమన్నారు. ప్రపంచ విద్యాపొత్తులను పెంపొందించడం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు అంతర్జాతీయ అభ్యసన పెంచడం కోసం వ్యూహాలను వారితో చర్చించడానికి ఇది మంచి అవకాశమన్నారు. దీనికోసం ఇరువురి మధ్య సహాయ సహకారాలు అందించుకుంటారన్నారు. విద్యార్థులు ప్రధానంగా సాంకేతికతపై దృష్టి సారించి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన టెక్నాలజీలకు అనుగుణంగా పట్టు సాధించాలని దీంతో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చన్నారు. సాంకేతికత, టెక్నాలజీలపై పూర్తి స్థాయిలో నైపుణ్యాలను ప్రదర్శిస్తే మెరుగైన ఉపాధి అవకాశాలను సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామనాథమ్, రిజిస్ట్రార్ ప్రదీప్‌కుమార్, డీన్‌లు దీపాంకర్ రాయ్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురుగుతో సావాసం

డ్రైనేజీ అస్తవ్యస్తం ● చిరుజల్లులతోనే రోడ్లపైకి మురుగునీరు ● రోడ్లు వేశారు - కాల్వలు మరిచారు

కాల్వలపైనా ఆక్రమణలే ● పట్టించుకోని అధికారులు ● ప్రజలకు తప్పని ఫీ(పా)ట్లు



కోటపల్లె, ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలో రోడ్లపై మురుగునీటి ప్రవాహం

పీలేరు రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో అస్తవ్యస్థ డ్రైనేజీ వ్యవస్తంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే వీధులు మురుగు మయంగా మారుతున్నాయి. ఓవైపు దుర్వాసన, మరోవైపు దోమల బెడద ఎక్కువవడంతో ప్రజలను రోగాల భయం వణికిస్తోంది.

పట్టణంలో నాలుగు చినుకులు రాలితే మురుగునీరు రోడ్లపైకి చేరి జనాన్ని వణికిస్తోంది. పట్టణంలో సుమారు 150 వీధులు, 60 వేలు జనాభా ఉన్నా ఎక్కడా పద్ధతి ప్రకారం మురుగు నీటి కాల్వలు నిర్మించక పోవడం గమనార్హం. ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాల్వల్లో వెళ్లాల్సిన మురుగునీరు రోడ్లపైకి చేరుతోంది. దీనికి తోడు పట్టణంలో పలుచోట్ల మురుగు కాల్వలు శిథిలావస్థకు చేరుకోవడంతో సమస్య మరింత ఇబ్బంది కరంగా మారుతోంది. వరోవైపు పలు చోట్ల ప్రధాన రహదారులు, పట్టణంలో మురుగు కాల్వలపై వెలిసిన అక్రమ కట్టడాలతో సమస్య మరింత ముదురుతోంది.

సీసీ రోడ్లు వేసి...

పట్టణంలో పలు చోట్ల సీసీ రోడ్లు వేశారే కానీ మురుగునీటి కాల్వలు నిర్మించక పోవడంతో ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు, వర్షపు నీరు వెళ్లే మార్గం లేకపోయింది. దీంతో సమస్య నానాటికీ ఇబ్బంది కరంగా మారింది. ఇక శివారు ప్రాంతాల్లో ఇక్కట్లు వర్ణణాతీతం. పట్టణ శివారు పాత్రా లైన రాజీవ్ నగర్, కొత్తపల్లె రోడ్, మోడల్ కాలనీ, వినాయక నగర్, తిరుపతి రోడ్, నాగిరెడ్డి కాలనీ, యర్రమరెడ్డిగుట్ట తదితర ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మరింత అధ్వానంగా తయారైంది. సమస్య తీవ్రతను పంచాయతీ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలో ఒక్క ప్రాంతంలోనూ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం గమనార్హం. పట్టణంలోని కోటపల్లె రోడ్, రాజీవ్‌నగర్, ఇందిరానగర్, ఆర్టీసీ బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు, ఎల్‌బీఎస్ రోడ్‌లోని ఎస్‌వీ మహల్, డీలక్స్ రోడ్ తదితర ప్రాంతాల్లో వర్షం వస్తే రోడ్డుపై వెళ్లే పరిస్థితి ఉండదు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ దశాబ్దంపైగా ప్రతిపాదనలకే పరిమితమైంది.



శివారు ప్రాంతాలలో ఇళ్లవద్దే మురుగునీటి గుంటల దర్శనం



కాల్వ లేకుండా వేసిన సీసీ రోడ్డు

సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



పట్టణంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ఉన్నంతలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనకే ప్రాధాన్యత. అండర్ డ్రైనేజీ మంజూరైతే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయి. మురుగునీరు రోడ్లపైకి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటాం. ప్రజలు తమవంతు సహకారం అందించాలి. కాల్వల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్త వేయకుండా సహకరించాలి.

బ్రహ్మానందరెడ్డి, ఈఓ, మేజర్ గ్రామపంచాయతీ, పీలేరు

అక్రమ కట్టడాలు తొలగించాలి



మురుగునీటి కాల్వలపై వెలసిన అక్రమ కట్టడాలు తొలగించాలి. శిథిలావస్థకు చేరిన కాల్వలు మరమ్మతు చేయించాలి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయరాదు. ఇళ్లు, షాపుల నుంచి ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను వేరు చేసి పంచాయతీ సేకరించాలి. ఎడాపెడా ప్లాస్టిక్ ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్లే సమస్య జఠిలంగా మారింది. ఎప్పటికప్పుడు పంచాయతీ పర్యవేక్షణ తప్పనిసరి.

గోపినాథరెడ్డి, రిటైర్డ్ ఈఈ, పీలేరు

మురుగు కదిలే దారేది..?



రైల్వేస్టేషన్ రహదారిపై మురుగునీరు

వాల్మీకిపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షం కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో కదలని మురుగుతో జనావాసులకు సైతం తిప్పలు తప్పడం లేదు. ఎటు చూసినా మురికి కాల్వలు పొంగిపొర్లుతూ దుర్వాసనలు వస్తుండడం గమనార్హం. స్థానిక నమాజ్‌కట్టవీధి, గంగమ్మగుడి వీధి ప్రాంతాల నుంచి నివాసాల మురికినీరు రైల్వేస్టేషన్ సమీపంలో చేరి దుర్గంధ భరితంగా తయారవుతోంది. ఎటూ కదలని మురికినీరు వర్షాలకు రోడ్డుపై చేరడంతో వాహన చోదకులకు సైతం ఇబ్బంది కరంగా తయారవు తోంది. వర్షాల కారణంగా ఎక్కడ వ్యాధుల బారిన పడతామోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ వీటిపై అధికారులు చర్యలు చేపట్టి పారిశుధ్య పనులు ముమ్మరం చేయాలని కోరుకుంటున్నారు.



జెట్టిపాళ్యం వీధిలో కాల్వ నుంచి పొర్లుతున్న మురుగునీరు

టీ కన్నా మందు మాత్రం దొరుకుతుంది

బెల్ట్‌షాపులు అరికట్టడంలో నిర్లక్ష్యం ఎందుకు ● మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు



ఎక్సైజ్ పోలీసులను ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు

ములకలచెరువు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): 'ఉదయాన్నే దుకాణాల్లో టీ దొరకదేమో గానీ, బెల్ట్‌షాపుల్లో మందు మాత్రం దొరుకుతోందని... విచ్చలవిడిగా ఉన్న బెల్ట్‌షాపులను ఎందుకు అరికట్టలేక పోతున్నారని' ఎక్సైజ్ పోలీసులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సమావేశంలో చౌడసముద్రం సర్పంచ్ రాంబాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెండు నుంచి నాలుగు బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నా అధికారులు ఎందుకు అరికట్టడం లేదన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గురించి సమాచారం ఇవ్వడం లేదన్నారు. ఎంపీడీఓ హరినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రతినిధులకు సమాచారం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. వరుసగా మూడు సమావేశాలకు రాని అధికారులపై చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు. సమావేశంలో ఎంపీపీ సాయిలీల, జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ, ఎంఈఓ వెంకటరమణ, ఏఓ స్రవంతి, ఏఈలు దినేష్‌కుమార్, చక్రపాణిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ మోహన్ ప్రతాప్, ఏపీఓ నారాయణస్వామి, ఏపీఎం మధుశేఖర్‌బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ తప్పులను సరిచేసుకోండి



ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి

గుర్రంకొండ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థిని, విద్యార్థులు ఆధార్ తప్పులను సరిచేసుకోవాలని ఎంపీడీఓ పరమేశ్వర రెడ్డి అన్నారు. గుర్రంకొండ, తరిగొండ, చెర్లోపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఆధార్ కేంద్రాలను గురువారం తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ పిల్లలు, విద్యార్థుల ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాలన్నారు. పుట్టినతేదీ, పేరు, చిరునామాను సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ సురేంద్రబాబు, ఏఈ లాల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

తంబళ్లపల్లె, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎంపీడీఓ బాపూజీ పట్నాయక్ అన్నారు. గురువారం గోపిదిన్నె, గుండ్లపల్లె సచివాలయాలను తనిఖీ చేసిన ఆయన సచివాలయ రికార్డులు, ఉద్యోగుల హాజరు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రతి ఉద్యోగి బాధ్యతల నిర్వహణపై ఆరాతీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలన్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యక్తుల సమాచారం ఇవ్వండి

గుర్రంకొండ, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణం, గ్రామాల్లో కొత్త వ్యక్తుల సంచారంపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రఘురాం తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి సమాచారాన్ని తెలపాలన్నారు. నాటు సారా, మద్యం అమ్మకాలపై కూడా పోలీసులకు ప్రజలు సమాచారం ఇవ్వాలన్నారు.

నూతన జిల్లా కమిటీ ఎంపిక

అధ్యక్షుడిగా నాగు నాయక్, కార్యదర్శిగా శంకర

మదనపల్లె అర్బన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): అల్ ఇండియా బంజారా సేవా సంఘం సభ్యులు జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బుక్యా నాగు నాయక్, కార్యదర్శిగా శకర్ నాయక్‌ను ఎంపిక చేశారు. జిల్లా యువత అధ్యక్షుడిగా మనోజ్‌కుమార్‌ను ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో అన్ని తండాలు పర్యటించి బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. బంజారాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు.

కాల్వలపై కప్పులు ఏర్పాటు చేయండి

తంబళ్లపల్లె, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వీధుల్లో మురికి నీటి కాల్వలకు పై కప్పులు ఏర్పాటు చేయాలని టీడీపీ బీసీ నేత చంద్రశేఖర్ కోరారు. గురువారం స్థానికులతో కలిసి ఎంపీడీఓ బాపూజీ పట్నాయక్‌కు వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ కాలేజీ నుంచి మల్లయ్యకొండ రోడ్డు వరకు, సాలివీధి, మసీదు వీధి, నాగేంద్ర వీధుల్లో వైసీపీ ప్రభుత్వంలో మురికి నీటి కాల్వలు నిర్మించి వాటిపై కప్పులు వేయకుండా వదిలేశారన్నారు. కాల్వలపై మూతలు లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ, దోమలు బెడద ఎక్కువై ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులు, వృద్ధులు కాల్వలో పడి గాయాల పాలవుతున్నారని వాపోయారు. అధికారులు కాల్వలపై కప్పులు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో తుకారం, రెడ్డప్ప పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌గా త్యాగరాజు ప్రమాణం



చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న గుత్తికొండ త్యాగరాజు

ములకలచెరువు, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సోంపల్లె సింగిల్‌విండో చైర్మన్‌గా గుత్తికొండ త్యాగరాజు ప్రమాణం చేశారు. స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో గురువారం త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కూటమి నేతలు, కార్యకర్తల నడుమ చైర్మన్ సహా సభ్యులు రవిచంద్ర, మౌలాసాహెబ్ ప్రమాణం చేశారు. జనసేన ఇన్‌చార్జి పోతుల సాయినాథ్, టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, జిల్లా కార్యదర్శి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రమణ, మాజీ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి, బీజేపీ నేత గోపాల్‌రెడ్డి, నేతలు పాల రాము, రెడ్డెప్ప, దయ్యాల శ్రీనివాసులు, కృష్ణమూర్తి, బషీర్, రాము, గంగాదేవి పాల్గొన్నారు.

రైతులకు సరైన పరిహారం ఇప్పించండి

మదనపల్లె టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జాతీయరహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కొత్తవారిపల్లె రైతులు సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి విన్నవించారు. గురువారం సబ్‌కలెక్టరేట్‌లో కొత్తవారిపల్లె రైతులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ ఎన్‌హెచ్ 71 నిర్మాణంలో తాము భూములు కోల్పోయామని, పరిహారం చెల్లించడంలో రెవెన్యూ అధికారుల తప్పిదంతో చాలామందికి పరిహారం అందలేదన్నారు. ఈ విషయమపై రెండేళ్లుగా వీఆర్‌ఓ చుట్టూ తిరుగుతున్నా బిల్లులు ఆన్‌లైన్ చేయడం లేదని వాపోయారు. దీంతో సబ్‌కలెక్టర్ కళ్యాణి మదనపల్లె తహసీల్దార్‌కు ఫోన్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతులు గంగిరెడ్డి, ఎ.వెంకరటమణ, సుబ్రమణ్యం, కృష్ణమూర్తి, రమేష్‌బాబు పాల్గొన్నారు.

సింగిల్‌విండో త్రీమెన్ కమిటీ ప్రమాణం

అభినందించిన టీడీపీ నాయకురాలు పర్వీన్‌తాజ్



త్రీమెన్ కమిటీని సత్కరిస్తున్న పర్వీన్‌తాజ్

బి.కొత్తకోట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగిల్‌విండో పాలకవర్గంగా నియమించబడిన త్రిసభ్య కమిటీ గురువారం ప్రమాణం చేసింది. రంగసముద్రం రోడ్డులోని సింగిల్‌విండో కార్యాలయంలో త్రీమెన్ కమిటీ చైర్మన్‌గా డేరింగుల నారాయణ, సభ్యులుగా గట్టురెడ్డెప్ప, రమణారెడ్డి ప్రమాణం చేశారు. నియోజకవర్గంలో మూడు మండలాల సహకార సంఘాలకు ప్రభుత్వం ఇటీవల త్రీమెన్ కమిటీలను నియమించిన విషయం తెలిసిందే. వీరిని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్‌తాజ్ సత్కరించారు. ఆమె మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి న్యాయం జరుగుతుందనేందుకు వీరి నియామకం నిదర్శనమన్నారు. నేతలు నూర్‌అహ్మద్, పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి మొటుకు శివ అభినందించారు. చైర్మన్ నారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి చైర్మన్‌గా అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ లక్ష్యం, రైతుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో సీఈఓ ఆదినారాయణ, నేతలు నాసర్, చావిడికిట్టన్న, చౌడప్ప, పద్మనాభ, నాగరాజు, చలపతి, వెంకట్రమణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం విలువ తెలుసుకోవాలి



పాలిటెక్నిక్ కళాశాలలో మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

మదనపల్లె టౌన్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పచ్చదనం విలువలు తెలుసుకోవాలని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో కార్తీక వనమహోత్సవం నిర్వహించారు. ఉసిరి మొక్కను నాటిన ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంచడంలో మొక్కలు నాటుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎఫ్ఎస్ఓ కె.సుధాకర్, ఎఫ్‌బీఓ సి.శోభారాణి, ఏబీఓ హరిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.